అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వార్షికోత్సవం
ప్రత్యేక సంచిక
9th ANNIVERSARY August 01 to 31 నవతెలంగాణ 2015-2024 CELEBRATIONS
శనివారం | 31 ఆగస్టు - 2024 | నిజామాబాద్-కామారెడ్డి

www.navatelangana.com

సిరుల జిల్లా.. నిజామాబాద్

- విత్తన బాంఢాగారంగా ప్రసిద్ధి
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేస్తున్న ఎస్సారెస్పీ, నిజాంసాగర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా.. సిరుల జిల్లాగా పేరుగాంచింది. అటు ఎస్సారెస్పీ, అటు నిజాంసాగర్ ప్రాజెక్టులు ఉమ్మడి జిల్లాకు సాగునీరందిస్తుంది. ఇక్కడి రైతులు స్వయంగా విత్తనాలు తయారు చేస్తూ ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈ రంగంలో అంకాపూర్ ప్రసిద్ధిగాంచింది. దీంతో నిజామాబాద్ జిల్లా అన్నపూర్ణ జిల్లాగా పేరు గాంచినది. అంతేకాకుండా విద్య, వైద్యంలోనూ అన్ని సౌకర్యాలతో ఎన్నో రకాల వైద్య సదుపాయాలు, విద్య ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రత్యేక ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటైనటువంటి జిల్లా. సాగులో వరి, పసుపు, చెరుకు, మొక్కజొన్న, సోయాబీన్, కందులు, పెసర్లు, ఇతర పంటలకు ప్రసిద్ధిగాంచింది. నవతెలంగాణ వార్షికోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక స్టోరీ.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 25 లక్షల జనాభా ఉంది. మొత్తం 9 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ నియోజకవర్గ స్థానాలున్నాయి. నిజామాబాద్ జిల్లా ధాన్యాగారాంగా పేరుగాంచింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాగుయోగ్యమైన భూమి 10 లక్షల ఎకరాల వరకు ఉండగా.. అందులో వరి సుమారు 5.50 నుంచి 6 లక్షల ఎకరాల్లో సాగవుతుంది. వరి తరువాత అత్యధికంగా మొక్కజొన్న, సోయాబీన్ 1.5 లక్షల ఎకరాల చొప్పున సాగవుతుంటుంది. వీటితో పాటు వాణిజ్య పంటల సాగు సైతం ఎక్కువగా ఉంటుంది. పసుపు పంటకు ప్రసద్ధిగాంచింది. జొన్న, కందులు, పెసర్లు, మినుములు, వేరుశనగ, సోయాబీన్ పంటలను సాగు చేస్తున్నారు మరి కొన్ని ప్రాంతాలు చెరుకు పంటను సాగు చేస్తున్నారు. గతంలో నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ చక్కెర కర్మాగారాలు ఉన్నప్పుడు కొన్ని వేల ఎకరాలలో చేరుకు పంట సాగు చేసేవారు, ప్రస్తుతం చెరుకు ఫ్యాక్టరీలు మూతపడడంతో చెరుకు పంట సాగు తగ్గింది.

ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల రైతు కుటుంబాలు ఉన్నాయి. మిగతా 2లో..

ప్రజలకు ప్రభుత్వానికి వారధి

- నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక. ప్రజల సమస్యలను గుర్తించి సమస్యలు పరిష్కరించే దిశగా తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న పత్రిక. ఇలాంటి పత్రిక తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవతెలంగాణ దినపత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

సరోజనమ్మ జీవితం.. ప్రజాసేవకే అంకితం

- గోశాలకు ఎకరంన్నర పొలం
- రూ.20 లక్షలతో ధర్మశాల నిర్మాణం
- మరణానంతరం మెడికల్ కళాశాలకు పార్థివదేహం
- సరోజనమ్మ సేవలకు సాటిలేరంటున్న ప్రజలు



రూపాయి దానం చేయడానికి కూడా ఆలోచించే ప్రస్తుత సమాజంలో తోటి వారికి అవసరమైనంత సహాయం చేయాలనే సంకల్పం ఉండటం ఎంతో గొప్ప విషయం. అంతేకాదు ఉన్న ఆస్తిని సమాజంలో అభాగ్యులకు అందించి మానవత్వం చాటుతున్నారు బోధన్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ గుర్రాల సరోజనమ్మ. 84 సంవత్సరాల వయసులో ఆమె సామాజిక సేవా దక్పథం ఎంతోమందికి స్ఫూర్తిని కలిగిస్తోంది. ఆమె ఉద్యోగం చేసి సంపాదించిన ఆస్తులను మానవతా దక్పథంతో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలకు కేటాయిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆమె చేస్తున్న సేవలపై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-బోధన్

ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన గుర్రాల సరోజనమ్మ అదే తీరులో సమాజంలో కూడా తనవంతు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పదిమందికి ఉపయోగపడే ఏదైనా కార్యక్రమం చేపడుతున్నారంటే ఆమె తప్పనిసరిగా అక్కడ తనవంతు సేవా కార్యక్రమం చేపడతారు. తనకు ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్ సొమ్ముతో సమాజానికి తనవంతు సేవా సహకారాలు అందిస్తున్నారు. ఇప్పటికే ఆమె లక్షల రూపాయల నిధులు అందిస్తూ బీదల సహాయం కోసం పనికి వచ్చే పనులు చేపట్టారు. పొట్ట కూటి కోసం పల్లె నుంచి పట్నాలకు వచ్చిన నిరుపేదలు అద్దె ఇండ్లలో జీవనం సాగిస్తున్న కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారి అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు చాలాచోట్ల ఇంటి యజమానులు అనుమతించరు. ఈ విషాదకర పరిస్థితిలో ఆ కుటుంబ సభ్యులు పడే మానసిక క్షోభను ప్రత్యక్షంగా చూసిన సరోజనమ్మ మనసు కలిచివేసింది. ఇందుకు ఏదో పరిష్కార మార్గం చూపాలని సంకల్పించింది. ఇలాంటి నిరుపేదలు తమ కుటుంబ సభ్యుడి అంతిమ సంస్కారాలు కుల, మత వర్గాలకతీతంగా వారి వారి సంప్రదాయాలకు అనుగుణంగా ఉచితంగా జరుపుకునేందుకు సౌకర్యంగా ఉండేవిధంగా దర్మస్థలిని ఏర్పాటు చేశారు. బోధన్ పట్టణంలోని చెక్కి చెరువు పరిసరాల్లో ఉన్న శ్మశాన వాటిక ప్రహరీకి అనుకుని తన సొంత డబ్బులు రూ.30 లక్షలు వెచ్చించి ధర్మ స్థలం నిర్మాణం చేపట్టింది. ఈ భవనంలో ఫ్రీజర్, కరెంట్, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చేశారు. దాంతో ఇప్పటి వరకు ఎందరో ఈ ధర్మస్థలిని ఉపయోగించి అంత్యక్రియల తంతు పూర్తి చేశారు. అలాగే బోధన్ పట్టణంలోని లైబ్రరీలో పాఠకుల సౌకర్యార్థం రూ.20 వేల విలువ గల పోటీ పరీక్షలకోసం పుస్తకాలు అందించారు. నీటి శుద్ధి యంత్రం అందించారు. కందకుర్తిలో గల గోశాలకు 2లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఈ మధ్య సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం(లైబ్రరీ)కి పాఠకుల సౌకర్యార్థం రూ.48000 లతో మరుగుదొడ్డిని నిర్మించారు.

సేవా కార్యక్రమాలే జీవితంలో గుర్తుండిపోతాయి



జీవించి ఉన్నంతకాలం సాటివారికి మనవంతుగా ఏదైనా సాయం చేయాలనుకున్నాను. ఇందులో భాగంగానే నాశక్తి కొలదీ సాయం చేస్తూ వచ్చాను. చేసిన మేలు నలుగురి మేలు కోసం చేసేవి. కనుక నా మనసు మంచే చేస్తుంది. ఈ కార్యక్రమాలకు అప్పటి వరకు ఎవరి నుంచి ఆర్థిక సహాయం తీసుకోలేదు. పొదుపు చేసినవి, నెల వారీ పెన్షన్ వచ్చే డబ్బులే ఖర్చు పెడుతున్నాను.

- గుర్రాల సరోజనమ్మ, సమాజ సేవకురాలు.

సేవ కార్యక్రమాలకు సహకరిస్తున్నా

రిటైర్డ్ ఉపాధ్యాయురాలు గుర్రాల సరోజనమ్మ చేసే సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఆమె సేవా కార్యక్రమాలకు మేము సైతం అండగా ఉంటూ సహకరిస్తున్నాం. నేటి సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేవారు చాలా తక్కువ. అందుకే తమ వంతు చేయూతనందిస్తూ ఆమెకు ఎల్లవేళలా అండగా ఉంటున్నాం. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్‌కు కోటి రూపాయల ఇంటిని విరాళంగా రాసిచ్చిన సరోజనమ్మ సేవలను మేము జీవితంలో మర్చిపోలేము. ఆమె సేవలు ఇంకా ఎందరికో ఆదర్శం కావాలని మనసారా కోరుతున్నాం.

- అద్దంకి హుస్సేన్, ఈపీఎస్ జిల్లా కన్వీనర్

మెడికల్ కళాశాలకు పార్థివదేహం అంకితం..

గుర్రాల సరోజనమ్మ సమాజ సేవలో తనవంతు ప్రత్యేక పాత్ర పోషించడమే కాకుండా తన మరణానంతరం తన దేహం వథా కాకుండా వైద్య విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలకు రాసిచ్చారు. అంతేకాకుండా పట్టణ నడిబొడ్డున ఉన్న కోటి రూపాయల విలువైన తన ఇంటిని తెలంగాణ ఆల్ పింఛనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్‌కు వీలునామా రాసిచ్చారు. తనకు వారసత్వంగా వచ్చిన 1.30 ఎకరాల పొలాన్ని బోధన్ గోశాల వారికి అందించారు. నేటి సమాజమంతా డబ్బు చుట్టూ తిరుగుతోందనేది జగమెరిగిన సత్యం. కానీ ఇందుకు భిన్నంగా తనకున్న ఆస్తులు, కష్టార్జితాన్ని నిరుపేదలు, అనాథల అవసరాలు గుర్తించి వారికి అండగా నిలుస్తోంది సరోజనమ్మ. 84 సంవత్సరాల వయసులో ఆమె సామాజిక సేవా దక్పథం ఎంతోమందికి స్ఫూర్తిని కలిగిస్తోంది. ఆమె ఉద్యోగం చేసి సంపాదించిన ఆస్తులను మానవతా దక్పథంతో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలకు కేటాయిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నిజామాబాద్ నగర కేంద్రంలో మల్లు స్వరాజ్యం మెమోరియల్ క్లినిక్‌కు అనుబంధంగా జనరిక్ మందుల కోసం రూ.2 లక్షలు విరాళం అందించి నిర్వహణ బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా, డివిజన్ శాఖ గౌరవ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సిరుల జిల్లా.. నిజామాబాద్

-మొదటిపేజీ తరువాయి

ఎక్కువగా సాగుమీదే ఆధారపడి జీవిస్తుంటారు. సాగునీటి అవసరాలు తీర్చేందుకు అటు ఎస్సారెస్పీ, ఇటు నిజాంసాగర్ ప్రాజెక్టులు ఉండటంతో వీటి ఆయకట్టు పరిధిలో పంటలను సస్యశ్యామలం చేస్తున్నాయి. నీటి లభ్యత ఎక్కువగా ఉన్న కారణంగా వరి పంట ఎక్కువగా సాగవుతుంటాయి.

జిల్లాకు విద్యలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. అందులోను నిజామాబాద్ జిల్లాకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడే ప్రత్యేక యూనివర్సిటీని డిచ్‌పల్లి ప్రాంతంలో 'తెలంగాణ యూనివర్సిటీ' గా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జిల్లాలో ప్రాథమిక విద్య, ఉన్నత పాఠశాలు, ఇంటర్మీడియట్, ఒకేషనల్, డిగ్రీ, పీజీ కళాశాలలు, టిటిసి, బీఈడీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు సంక్షేమ హాస్టల్ లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు కస్తూరిబా పాఠశాలలు ఉన్నాయి. విద్య పైన ప్రత్యేక శ్రద్ధతో పాటు సాంకేతిక విద్య ఐటిఐ కళాశాలలు, వ్యవసాయ పరిశోధన కేంద్ర లు ఉన్నాయి.

నిజామాబాద్ జిల్లా నుండి రవాణా సౌకర్యాలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజనల్ కార్యాలయం నుండి బస్సు సౌకర్యాలు నర్సి, నాందేడ్, ముంబాయి, గుంటూరు, పాలమూరు, వింజమూరు, కాకినాడ, భద్రాచలం, తిరుపతి, వేములవాడ వంటి ప్రాంతాలకు సైతం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా బస్సు సౌకర్యలు నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల నుండి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు సైతం ఈ బస్సుల సౌకర్యాలు ఉన్నాయి.

నిజామాబాద్ జిల్లాకు ప్రత్యేక మెడికల్ కళాశాల ఉంది ఇక్కడ. అన్ని రకాల వైద్యా సేవలు అందిస్తారు. నిజామాబాద్ జిల్లాలో ఏడంతస్తుల భవనం అక్కడ అన్ని రకాల రోగులకు వైద్య సదుపాయాలు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఉన్న సిజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా రోగాలకే కాకుండా, ప్రత్యేకంగా గర్భిణీలకు ప్రసవాలకు, అప్పుడే పుట్టిన పిల్లలకు ఎన్ఐసియు, గుండె వైద్య నిపుణులు, నరాల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చర్మవైద్యానికి, ఏఆర్టీ సెంటర్, టీబీ ఇలా అన్ని రకాల అనారోగ్య సమస్యలకు వైద్య పరిష్కారం అందించేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఉంది. నిజామాబాద్ జిల్లా నలుమూలల నుండి వైద్య చికిత్స కోసం వస్తుంటారు. అంతే కాకుండా నిజామాబాద్ జిల్లాకు అనుకొని ఉన్న మహారాష్ట్ర, ఆదిలాబాద్ జిల్లా ప్రాంతం వారు కూడా వైద్య చికిత్స నిమిత్తం వచ్చి చికిత్స పొందుతుంటారు.

సమస్యల పరిష్కారంలో ముందంజ

- ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ



నవతెలంగాణ-ఎడపల్లి

అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తోంది నవతెలంగాణ దినపత్రిక. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉంది. అంతేకాకుండా నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాడుతోంది. వారి పరిష్కారానికి కృషి చేస్తుంది. నవతెలంగాణ దినపత్రిక మరింత ముందంజలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.

నవతెలంగాణ నిర్భయంగా పనిచేస్తుంది

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల దుర్గారెడ్డి



నవతెలంగాణ-నిజాంసాగర్

పత్రికలు స్వేచ్ఛాయుతంగా పనిచేసినప్పుడే వాటి విలువలు పెంపొందుతాయి. ఏ ఒక్కరికీ బానిస కాకుండా పత్రిక ఉండాలి. అలా ప్రజల పక్షాన నిలబడి ప్రతి దినం ప్రజల సమస్యలను వెలికి తీస్తోంది నవతెలంగాణ. ఈ పత్రిక ఒకప్పుడు ప్రజాశక్తిగా ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక తెలంగాణ రాష్ట్రంలో ప్రజాశక్తి వారసురాలిగా నవ తెలంగాణ ఆవిర్భవించింది. ఈ శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

వారిధిగా నిలిచేవే పత్రిక

- బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ

నవతెలంగాణ-బోధన్



వార్త పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిస్తేనే అది ప్రజాస్వామ్యానికి సంపూర్ణ అర్థం. అలాంటి ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వానికి తెలియజేస్తుంది నవతెలంగాణ దినపత్రిక. నవతెలంగాణ దినపత్రికలో వార్తలు కానీ కథనాలు కానీ బాగుంటాయి. ప్రజల దైనందిన జీవితంలో సమస్యలు పరిష్కారానికి ఉత్తమ కథనాలు రాస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసేలా వార్తలు ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా కార్యాలయ సిబ్బందికి, విలేకరులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

కార్మికుల పక్షం

- ఎంపీడీవో తిరుపతి రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి



కార్మికులకు, కర్షకులకు గొంతుకై, వారి పక్షాన నిలిచే ఏకైక పత్రిక నవ తెలంగాణ. వాస్తవాలను రాయటంలో ముందు వరుసలో ఉండే పత్రిక. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యలో వారధిగా పని చేస్తుంది. 9వ ఏటా అడుగు పెడుతున్న నవతెలంగాణ దినపత్రికకు, పత్రిక సిబ్బందికి, విలేకరులకు, పాఠకులకు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

అన్ని దశల్లోనూ ప్రజల పక్షానే

- ఎమ్మార్వో నిజాంసాగర్ బిక్షపతి



నవతెలంగాణ-నిజాంసాగర్

నవతెలంగాణ దశాబ్దాల ప్రజాశక్తి వారసత్వం పునికిపుచ్చుకుంది. ప్రజాశక్తి దినపత్రిక నాలుగున్నర దశాబ్దాలు పూర్తిచేసుకుని దాని వారసురాలుగా నవతెలంగాణ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నవ తెలంగాణ సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు, విలేకరులకు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. అన్ని దశల్లోనూ ఈ పత్రిక ప్రజల పక్షానే నిలబడుతుంది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నవతెలంగాణ పత్రిక నిలుస్తోంది. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలపై నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించడంలో నవతెలంగాణ తన వంతు పాత్ర పోషిస్తోంది.

నవతెలంగాణ పత్రిక ప్రజాపక్షం

- **ఇందల్‌వాయి ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్**

నవతెలంగాణ -డిచ్‌పల్లి



నవతెలంగాణ దినపత్రిక ప్రజల సాధక బాదల్లో తమవంతు పాత్ర పోషిస్తూ ముందు ఉంటుంది. అన్ని వర్గాల సమస్యలను వెలికితీస్తుంది. సమస్యలను ప్రభుత్వ అదికారుల దృష్టికి తీసుకెళ్లడంలో నిష్పాక్షపాతంగా వార్తలు రాయడంలో నవతెలంగాణ కృషి బాగుంది. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పత్రిక సిబ్బందికి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు.

మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి గొప్ప వరం

- **మానవ శరీరానికి ఖనిజ లవణాలు అవసరం**
- **ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, దీప్‌చంద్**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రజలు ఏ నీటిని ఎప్పుడు ఏ విధంగా తాగాలి, దాన్ని ఏ విధంగా వాడుకోవాలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దీప్ చంద్ ప్రత్యేకంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన నవ తెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. కలుషిత నీరు తాగడం వల్ల కలిగే వ్యాధులను తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, తాగునీటి కష్టాలు తీర్చడానికి రూపొందించిన పథకమే మిషన్ భగీరథ. సహజంగా లభించే నది జలాల్లో మన శరీరానికి అవసరమైన ఖనిజలవణాలు సరైన మోతాదులో ఉంటాయి. ఈ నదీ జలాలు సహజ ఇసుక ఫిల్టర్లరా ద్వారా వివిధ దశలలో శుద్ధి చేసి రంగు, వాసన, బురద, బాక్టీరియా, వైరస్‌లను తొలగిస్తాయి. శరీరానికి అవసరమైన ఖనిజలవణాలు తొలగించకుండా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న స్వచ్ఛమైన శుద్ధి చేసిన తాగు నీరు ఇంటింటికి నల్లా ద్వారా సమాన మొత్తంలో సరఫరా చేస్తున్నాం.



మానవ శరీరానికి సుమారు 300 నుండి 500 వరకు ఖనిజ లవణాలు అత్యవసరం. గోదావరి నది జలాలలో సుమారు 300 నుండి 450 వరకు ఖనిజ లవణాలు ఉంటాయి.

అర్వో డబ్బాల నీటిలో కేవలం 10 నుండి 20 లోపు ఖనిజ లవణాలు ఉంటాయి. వీటిలో బాక్టీరియా త్వరగా పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటాయి. అతి తక్కువ లవణాలు ఉన్న అర్వో డబ్బాల నీరు తాగడం వల్ల కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు వచ్చే అవకాశం ఎక్కువ. లవణాల సంఖ్య మోతాదుకి మించి ఉన్న సంధార్భాల్లో మూత్ర పిండాలు త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. మిషన్ భగీరథ నీరు క్షారత్వంలో ఉండటం వల్ల మూత్రపిండాల వ్యవస్థ సరిగా పనిచేస్తుంది.

మిషన్ భగీరథ నీటిలో ఖనిజలవణాలు తగు మోతాదులో ఉండటం వల్ల శరీరం నీరస పడిపోకుండా ఆరోగ్యం మెరుగుపడుతుంది. మిషన్ భగీరథ నీటిలో ఫ్లోరైడ్, కాల్షియం కావాల్సిన స్థాయిలో ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారతాయి. మిషన్ భగీరథ నీటిలో సోడియం, పొటాషియం, మెగ్నీషియం కావాల్సిన స్థాయిలో ఉండటం వల్ల అన్నిరకాల జీవ క్రియలు మెరుగుపడి మెదడు గుండె, రక్త నాళాలు, కండరాల యొక్క వ్యవస్థ, సరిగా పనిచేస్తుంది, ఆర్వో డబ్బా నీటిలో సోడియం లేకపోవడం వల్ల మెదడు చచ్చుపడే అవకాశం ఉంది. వివరించారు. మిషన్ భగీరథ నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవిస్తారు. మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్లాంట్ల నీటి పరీక్ష ప్రయోగశాలలో రాత్రి పగలు గంట గంటకు నీటి పరీక్షలు జరిపి నిర్ధారించిన తర్వాత మాత్రమే నీటిని గ్రామాలకు సరఫరా చేయడం జరుగుతుంది. అన్ని నీటివనరుల వద్ద రక్షిత మంచినీటి ట్యాంకు, నీటి సరఫరా పైప్ లైన్, వాల్వ్ చాంబర్లు, మంచినీటి నల్లాల పరిసరాలలో మురికినీరు నిలువకుండ ఎప్పటికప్పుడు చూసుకోవాలని సూచించారు.

మన ఇంటిలో అమర్చిన మిషన్ భగీరథ నల్లాకు విధిగా టాప్ ఉండేలా చూసుకోవాలి. లేకుంటే నీరు నల్లాలోకి ప్రవేశించి కలుషితమయ్యే అవకాశం ఉంటుంది. (క్రిమీ కీటకాలు కూడా పైపుల లోనకు ప్రవేశిస్తాయి. మిషన్ భగీరథ నల్లా ద్వారా తాగుటకు, వంటకు నేరుగా బిందెలోనే నీటిని పట్టుకోవాలని, రబ్బరు పైప్‌ను ఉపయోగించిన ఆ రబ్బరు పైప్‌లో నాచు పెరిగి నీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుంది. గ్రామాల్లో రక్షిత మంచినీటి ట్యాంకులను 10 రోజులకు ఒక సారి శుభ్ర పర్చాలి. ట్యాంకు శుభ్ర పరిచిన తేదీని, శుభ్ర పరచవలసిన తేదీని విధిగా రావాల్సి ఉంటుంది. రక్షిత మంచి నీటి ట్యాంకుల్లో ప్రతి 10 వేల లీటర్ల నీటికి 40 గ్రాముల చొప్పున బ్లీచింగ్ పౌడర్ ను ట్యాంకు పరిమాణం బట్టి ప్రతి రోజు, ప్రతి ఫిల్లింగ్ కు కలపాలి. బ్లీచింగ్ పౌడర్ ట్యాంకులో కలిపి కనీసం 30 నిముషాల తర్వాత మాత్రమే మంచి నీటి నల్లాలకు సరఫరా చేయాలి. క్లోరో స్కోప్ ద్వారా ప్రతి రోజు నీటిలో క్లోరిన్ శాతంను పరీక్షించి సరి చూసుకోవాలి. తాగునీటిపై మూతలు పెట్టి కాడ గిన్నెతో మాత్రమే నీటిని తీసుకోవాలి. జాతరలు, పెళ్లిళ్లు, సమావేశాలు, సభలు, వ్యవసాయ బావుల వద్ద నీరు తాగవలసి వచ్చినపుడు క్లోరిన్ మాత్రలు కలిపిన నీటిని మాత్రమే తాగాలి. వార్షాకాలంలో బాగా కాచి చల్లార్చిన నీటిని తాగాలి. గ్రామంలో వాంతులు, విరేచనాలు, అంటు వ్యాధులు ప్రభలినపుడు వెంటనే సంభందిత మండల అధికారి, వైద్యాధికారి, మిషన్ భగీరథ ఏఈ/ఏఈఈలకు సమాచారం అందజేయాలి.

ఉచిత శిక్షణ.. ఉపాధికి కల్పన

- **జీవితంలో స్థిరపడేలా ఉపాధి**
- **కుటుంబ ఆర్థిక అభివృద్ధికి బాటలు**
- **భవితకు భరోసా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధికి ఊతమిస్తూ భవితకు కొండంత భరోసాగా నిలుస్తూ.. కుటుంబ ఆర్థిక అభివృద్ధికి శిక్షణ అందజేస్తూ చదువుకున్న యువతకు స్వయం ఉపాధికి బాటలు వేస్తోంది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది యువతకు శిక్షణ ఇస్తూ అన్ని సకల సౌకర్యాలు కల్పిస్తూ ఒక్క రూపాయి ఖర్చు కాకుండా సకల సౌకర్యాలతో భోజనాలు, టీ, టిఫిన్ అందిస్తున్నారు. ఆయా రంగాలకు సంబంధించిన కిట్లు, డ్రెస్సులు, సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. చదువుకున్న యువతి యువకులకు కొండంత ధైర్యాన్నిస్తూ మార్కెట్లో ఉన్న డిమాండ్ మేరకు నిష్ణాతులైన శిక్షకులతో ఉత్తమ శిక్షణను అందజేస్తున్నారు. ఈ శిక్షణకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తోంది.



శిక్షణ పొందుతున్న యువత





2008నుండి శిక్షణ ప్రారంభం..

ఈ శిక్షణ సంస్థ 27 జూలై 2008లో నవీపేట్‌లో ప్రారంభించారు. డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ శివారులో 22 సెప్టెంబర్ 2014లో సొంత భవనం నిర్మించుకొని ఇక్కడినుండి శిక్షణను అందజేస్తున్నారు. డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్పూర్ శివారులోని ట్రైజం సెంటర్ పక్కన ఎకరం భూమిలో అన్ని సకల సౌకర్యాలతో ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటీఐ) ఇప్పటికీ 315 బ్యాచ్లలో 8530 మందికి తమ తమ నైపుణ్యాలను బట్టి ఆయా రంగాల్లో శిక్షణను అందజేశారు. ఇందులో 6080 మంది స్థిరపడగా స్వయంగా స్థిరపడిన వారు 5,891 మంది ఉన్నారు. ప్రస్తుతం 189 మంది వివిధ రకాల ఉద్యోగాలు చేస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది 2763 వివిధ వృత్తుల్లో కుటుంబాలను పోషించుకుంటున్నారు. మగ్గం వర్క్‌లో 837 మంది శిక్షణ పొందగా, దీనిలో 618 మంది స్థిరపడ్డారు. జ్యూట్ బ్యాగ్‌లో 684 శిక్షణా మంది పొందగా, 593 మంది స్థిరపడ్డారు. ఆర్టిఫీషియల్ జ్యువెలరీలో 39 మంది శిక్షణ పొందగా, 34 మంది స్థిరపడ్డారు. బ్యూటీ పార్లర్లో 139 శిక్షణ పొందగా 46 మంది స్వయాన స్థిరపడ్డారు. సెల్ఫోన్ రిపేర్ 835 మంది శిక్షణ పొందగా వారిలో 542 మంది స్థిరపడ్డారు. ఎలక్ట్రీషన్ 328 మంది శిక్షణ పొందగా 146 స్థిరపడ్డారు. ఏసి రిపేర్ లో 534 మంది శిక్షణ పొందగా 179 మంది స్థిరపడ్డారు. బైక్ రిపేర్‌లో 53 మంది శిక్షణ పొందగా, 37 మంది సిరపడ్డారు. సీసీటీవీ ట్రైనింగ్‌లో 150 మంది శిక్షణ పొందగా, 106 మంది స్థిరపడ్డారు. కంప్యూటర్ ట్రైనింగ్‌లో 224 మంది శిక్షణ పొందగా, 22 మంది స్థిరపడ్డారు. కార్ డ్రైవింగ్‌లో 107 మంది శిక్షణ పొందగా పదిమంది స్థిరపడ్డారు.

కేంద్ర గ్రామీణ అబివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా ప్రకటించే గ్రేడింగ్ లో గత నాలుగేళ్లుగా ఆర్ఎస్ఇటిఐని ఉత్తమ శిక్షణ కేంద్రంగా ప్రకటిస్తూ ప్రశంసా పత్రాలు అందజేస్తుంది. ఈ శిక్షణ కేంద్రానికి టోకల్ అడ్వయిజరీ కమిటీ చైర్‌పర్సన్‌గా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వ్యవహరి స్తున్నారు. అడ్వయిజారీ కమిటీ సభ్యులుగా పిడి డిర్ డిఎ, నాబార్డ్ జిల్లా ఎజిఎం, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, ఎంప్లాయిమెంట్ కార్యాలయ అధికారి, ఎస్‌బిఐ ఎజీఎం, ఆర్ఎస్ఈటీఐ సంస్థ డైరెక్టర్ అడ్వయిజరి కమిటీ సభ్యులు ఉంటారు. ఈ సంస్థ లో ఉదయం టిఫిన్, టీ, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంతో పాటు హాస్టల్ వసతి కూడా ఇక్కడే కల్పిస్తున్నారు. వారి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా శిక్షణ కాలం పూర్తి చేసిన వెంటనే సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. దీంతోపాటు ఆయా బ్యాంకుల నుంచి అవసరం ఉన్న వారికి రూణలను ఇప్పించి వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక చొరవ తీసుకుని లబ్ధి చేస్తున్నారు. కొన్ని రోజుల పాటు ఇక్కడ నేర్చుకుని, ఆ సర్టిఫికెట్లతో గల్ఫ్ దేశాలకు వెళ్లి స్థిరపడిన యువకులూ ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఉన్నారు. ఈ శిక్షణ కేంద్రానికి ప్రభుత్వ గుర్తింపు ఉంది. శిక్షణను బట్టి 45 రోజుల వరకు ఆయా కోర్సుల అధారంగా నేర్పిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. పదో తరగతి అనుతీర్ణత అయినవారు (వయస్సు18 నుంచి 45 వరకు) అర్హులు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధ్రువీకరణ పత్రాలు బ్యాంకు అకౌంట్ జిరాక్స్, పాన్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వంటి పత్రాలు జిరాక్స్ కాపీలతో సంప్రదించాలని, వివరాల కోసం 9246862990 నెంబర్‌కు ఫోన్‌చేయాలని డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ పేర్కొన్నారు.

కోర్సులు..

సెల్ఫోన్ రిపేరింగ్, సర్వీసింగ్, ఎసీ రిపేరింగ్, రిఫ్రిజిరేటర్ వర్క్, సీసీటీవీ ఇన్‌స్టలేషన్, హౌజ్‌వైరింగ్ ఎలక్ట్రిషియన్, ప్లంబర్, లైట్ మోటార్, టూ విలర్స్ సర్వీస్ రిపేరింగ్, ఫొటో గ్రఫీ, వీడియోగ్రఫీ, టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ, పాడి పరిశ్రమ ప్రొడక్ట్, మగ్గం, ఆర్టిఫీషియల్ జ్యూలరీ, క్యాండిల్ మేకింగ్, అగరబత్తి మేకింగ్, పికిల్స్, పేపర్ బ్యాగ్స్ మేకింగ్, కంప్యూటర్ అకౌంటింగ్‌కు సంబంధించిన శిక్షణ అందజేస్తున్నారు.ఒకోక్క బ్యాచ్ లో 25నుండి 35 మంది కి శిక్షణనిస్తూ తీర్చిదిద్దుతున్నారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్లో ఉన్న వస్తువుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రొఫెషన్ ను బట్టి ఆయా రంగాలకు చెందిన నిపుణులను పిలిపించి వారికి అవగాహన కల్పిస్తున్నారు. వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తూ ఏ ఒక్కరోజు సెలువు లేకుండా అనునిత్యం డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ పర్యవేక్షిస్తున్నారు.

యువతకు ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నాం

- **ఈ బ్యాగ్య లక్ష్మీ. ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్.**



స్టేట్ బ్యాంకు ద్వారా నిర్వహిస్తున్న ఆర్ఎస్ఈటిఐ సంస్థలో చాలామంది నైపుణ్యంతో పాటు బిజినెస్, జీవితంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించాలో తెలుసుకుంటు వారిలో ఆత్మవిశ్వాసం కల్పిస్తూ వారికి ముందుకు తీసుకుని వెళతున్నాం. స్వయం ఉపాధి అనేది అద్భుతమైన ఆలోచన. ఆర్థికంగా ఎదగడానికి ఇది ఒక మంచి అవకాశం.

చింత వద్దు.. మీకు ఉపాధికి దారి చూపుతాం..

- **సుంకం శ్రీనివాస్ సంస్థ డైరెక్టర్**



ఎస్‌బిఐ ఆర్ఎస్ఈటిఐ అనే సంస్థ 2008 నిజామాబాద్ జిల్లాలో ప్రారంభించాం. ఈ సంస్థ ద్వారా ఇప్పటి వరకు 8,500 మంది కి వివిధ రకాల శిక్షణ అందించాం. అందులో 6000 మంది ఇప్పటికే స్థిరపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంక్‌ల ద్వారా రుణ సదుపాయం 2,763 మందికి కల్పించి దారి చూపినం. మార్కెట్ లో ఉన్న డిమాండ్ కు అనుగునంగా అయా రంగాలలో శిక్షణను అందజేస్తున్నాం.

జీవితంలో స్థిరపడేలా డిజైన్ చేయిస్తాం..

- **కే రామకృష్ణ .ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్**



18 నుండి 45 సంవత్సరాల యువతకు స్వయం ఉపాధి తో జీవితంలో స్థిరపడేలా డిజైన్ చేసి కుటుంబాన్ని తమకు తాము నిలబడేలా శిక్షణ అందజేస్తున్న ఆర్ఎస్ఈటిఐలో ప్రత్యేకంగా జీవిత విలువలు , వ్యక్తిత్వ వికాసం, వ్యాపారంలో స్థిరపడటం పై అవగాహన తరగతులు నిర్వహిస్తున్నాం. వీటి ద్వారా మహిళలు, యువకులకు జీవితంపై అవగాహన పెరిగి శిక్షణ అనంతరం వ్యాపారం పెట్టుకుంటున్నారు. ప్రొజెక్టంపైన ప్రెజెంటేషన్ ద్వారా తరగతులు నిర్వహిస్తు తీర్చిదిద్దుతున్నాం. శిక్షణా అనంతరం ఎంతో మంది ఇప్పటికే స్థిరపడ్డారు. వ్యాపారం పెట్టుకోవటానికి బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నాం.


నిత్యం ప్రజల పక్షాన
నిలబడుతూ ప్రజా సమస్యలపై
గళం విప్పుతున్న 'నవతెలంగాణ'
దినపత్రిక 9వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
లావుడ్యా జైపాల్ నాయక్
వెంగళ్ పాడ్ (పాటీ తండా), మం॥ ఇందల్ వాయి,
జిల్లా॥ నిజామాబాద్


నిత్యం ప్రజల పక్షాన
నిలబడుతూ ప్రజా సమస్యలపై
గళం విప్పుతున్న 'నవతెలంగాణ'
దినపత్రిక 9వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
మనోజ్ కుమార్
ఎస్ హెచ్ ఓ, ఇందల్ వాయి


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి..
ఆర్మూర్, బాల్కొండ


అనుదినం జనస్వరం
అంటూ వాస్తవాలను వెలికి తీస్తూ ధైర్యంగా,
నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ
9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు,
ప్రకటనకర్తలకు, సిబ్బందికి
9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
యం. నరేష్
AE PR SD నిజామాబాద్.


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అంటూ వాస్తవాలను వెలికి తీస్తూ
ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ
9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు,
ప్రకటనకర్తలకు, సిబ్బందికి, 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
మీ శ్రేయోభిలాషి..
మం॥ బోధన్, జిల్లా॥ నిజామాబాద్


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అంటూ వాస్తవాలను
వెలికి తీస్తూ, ధైర్యంగా, నిజాయితీగా ప్రజల
పక్షాన వార్తలు రాస్తూ
9వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
సిబ్బందికి, 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు.
9th ANNIVERSARY
అభినందనలతో..
భక్త బృందం
జిల్లా॥ నిజామాబాద్


విద్య మా హక్కు
సర్కారు బడిలోనే
చదివించండి
పిల్లల జీవితాలలో
వెలుగుని పెంచండి.
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి హృదయాన ఉషోదయాన్ని నింపుతూ,
అనుదినం జన స్వరం వాస్తవాలను వెలికితీస్తూ,
ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ,
9వ వార్షికోత్సవం నిర్వహించుకోబోతున్న
శుభసందర్భంగా
నవతెలంగాణ దినపత్రికకు
శుభాకాంక్షలు...
డి. స్వామి
మండల విద్యాధికారి
భీమ్‌గల్


నిత్యం ప్రజల పక్షాన
నిలబడుతూ ప్రజా సమస్యలపై
గళం విప్పుతున్న 'నవతెలంగాణ'
దినపత్రిక 9వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
NAVATELANGANA
9th
YEARS ANNIVERSARY CELEBRATION
యం. నగేష్ రెడ్డి DEE
పురపాలక కార్యాలయం మరియు సిబ్బంది - బోధన్


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అంటూ వాస్తవాలను
వెలికి తీస్తూ ధైర్యంగా, నిజాయితీగా ప్రజల
పక్షాన వార్తలు రాస్తూ, 9వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు, ప్రకటనకర్తలకు,
సిబ్బందికి, 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
Anniversary Celebrations
తహసీల్దార్ కార్యాలయం మరియు సిబ్బంది
మం॥ నిజామాబాద్ రూరల్, జిల్లా॥ నిజామాబాద్


సిద్ధార్థ వొకేషనల్ & జూనియర్ కళాశాల
నాగిరెడ్డి పేట
2024 IPE (Gen) RESULTS
MPC 886/1000
CEC 848/1000
MPC 779/1000
BiPC 720/1000
BiPC 716
BiPC 708
1st Year Students
CEC 383
CEC 378
BiPC 376
BiPC 359
BiPC 345
BiPC 345
BiPC 337
CEC 336
BiPC 334
అర్హత:
SSC PASS,
Inter Pass/Fail
Degree Pass/Fail
Offered Courses:
MPHW (F), MLT,
ET, (Electrician), A & T
NSS
యు. మన్మోహన్ రెడ్డి M.A., M.Phill
ప్రిన్సిపల్
సెల్:-9666612259


నవతెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
అనుదినం జనస్వరం అంటూ వాస్తవాలను వెలికి తీస్తూ ధైర్యంగా,
నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా నవతెలంగాణ పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
సిబ్బందికి
9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
Anniversary Celebrations
ది రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ - నిజామాబాద్ జిల్లా

ఎలుగెత్తి చాటుతున్న నవతెలంగాణ



● ఏఎంసీ చైర్మెన్ అంకు సంధ్య దాము

నవతెలంగాణ-బోధన్

తెలంగాణలో ప్రజా సమస్యలను నవ తెలంగాణ పత్రిక ఎలుగెత్తి చాటుతోంది. నవతెలంగాణ పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయం. ఈ పత్రిక కార్మికులకు, రైతులకు పనిచేస్తూ అనుసంధానంగా పనిచేస్తుంది. పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. రైతుల పక్షాన ఉంటూ ప్రతి సమస్యపైన స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా నవతెలంగాణ కృషి చాలా అద్భుతంగా ఉంది. ప్రజాస్వామ్య పత్రిక అయినా నవతెలంగాణ పత్రిక. ఇలాంటి ఎన్నో వసంతాలు జరుపుకోవాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా పత్రిక కార్యాలయ సిబ్బందికి, విలేకరులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

సృజనాత్మక కథనాలను పాఠకులకు అందిస్తుంది



● ఎస్ఐ నరేష్

నవతెలంగాణ-రామారెడ్డి

నవతెలంగాణ దిన పత్రిక ప్రజల కోసం సజనాత్మక కథనా లను అందిస్తో ంది. ప్రజలకు నూతన ఒరవడితో వార్తలను అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వార్తలు ప్రచురించాలి. నవ తెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు, ముఖ్యంగా పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



నిర్భయంగా రాసేపత్రిక



మండల పశువైద్యాధికారి వి.రవికుమార్

నవతెలంగాణ-గాంధారి

నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా నవ తెలంగాణ పాఠకులకు, సిబ్బందికి, యాజమాన్యానికి విలేకరులకు శుభాకాంక్షలు. నిజాలను నిర్భయంగా రాసే పత్రికల్లో నవతెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంది. ఇలాగే పత్రికను కొనసాగించాలి.



ప్రజా సమస్యలపై కథనాలు

● బోధన్ మున్సిపల్ ఇంచార్జి డీఈ నగేష్‌రెడ్డి



నవతెలంగాణ-బోధన్

ప్రజా సమస్యలపై నవతెలంగాణ దినపత్రికలో రాసే కథనాలు బాగుంటాయి. నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యలపై దైనందిన వార్తలు బాగా రాస్తున్నారు. అలాగే మరిన్ని ఉత్తమ వార్తలు రాస్తూ ప్రజా సమస్యలకు పరిష్కార వేదికగా నిలవాలని కోరుతు న్నా. అలాగే నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భం గా సిబ్బందికి, విలేకరులకు మున్సిపల్ సిబ్బంది తరపున శుభాకాంక్షలు.

























ప్రజా సమస్యలు వెలికితీయడంలో ముందు వరుసలో నవతెలంగాణ

- నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రజా సమస్యలు వెలికి తీయడంలో నవ తెలంగాణ ముందు వరుసలో ఉంటుంది. విజయవంతంగా 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ పత్రిక యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు. అనుక్షణం ప్రజల పక్షం ఉంటూనే ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా వెలికి తీసి వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలి. ఇలాగే మంచి మంచి వార్తలు రాయాలి. ఎప్పటి కప్పుడు సమస్యలను వార్తలు, ఆర్టికల్స్ రూపంలో రాస్తున్నారు. రాబోవు రోజుల్లో పత్రిక మరింత రాటు దేలుతూ ఎల్లవేళలా ప్రజా పక్షంగా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

ప్రభుత్వానికి ప్రజలకు వారధి

- షేక్.జావిద్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు



నవతెలంగాణ-బాల్కొండ

నవతెలంగాణ దినపత్రిక అనుదినం ప్రజా సమస్యలను గుర్తిస్తుంది, అంతేకాకుండా ఆ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తుంది. ప్రజలకు అర్థమయ్యే విధంగా వార్తలు రాస్తుంది. ప్రభుత్వ పథకాలు ప్రజలకు కావలసిన వివరాలు నిత్యం ప్రచురిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా అందరికీ అందుబాటులో ఉంటుంది. నవ తెలంగాణ దినపత్రిక 9 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవ తెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

ప్రజల సమస్యలపై పోరాటాలు చేసే పత్రిక నవ తెలంగాణ

- డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజల సమస్యలపై పోరాటాలు చేసే పత్రిక ఒకటి ఉంది అంటే అది నవ తెలంగాణ దినపత్రిక.ప్రస్తుతం సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే దృష్టి సారిస్తూ ముందుకు వెళుతున్న పత్రికగా పేరుపొం దుతున్నది. ఇలాంటి పత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలి. 9వ వసంతంలోకి అడుగు పెడుతున్న నవతెలంగాణ దినపత్రికకు పత్రికలో పనిచేస్తున్న సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

రైతుల సమస్యలను వెలుగులోకి తెచ్చే పత్రిక

ఎల్లారెడ్డి ఏఎంసి కార్యదర్శి శ్రీకాంత్



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

విజయవంతంగా 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. రైతుల సమస్యలను వెతికి తీయడంలో నవతెలంగాణ దినపత్రిక ముందు వరుసలో ఉంటుంది. రైతుల సమస్యలను వెలుగులోకి తెచ్చే వార్తలు రాయడం అభినందనీయం. ప్రతిరోజు నవతెలంగాణ దినపత్రిక చదవడం వల్ల అన్ని రకాల విషయాలు తెలుస్తున్నాయి. పత్రికా రంగ విలువలను కాపాడుతూ ఇలాగే వాస్తవాలు రాస్తూ ముందుకు సాగాలని కోరుతూ నవతెలంగాణ యాజమాన్యానికి, విలేకరులకు, పాఠకులకు శుభాకాంక్షలు.

ప్రజల సమస్యలను వెలికితీయడంలో ముందుండే పత్రిక నవతెలంగాణ

- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజల సమస్యలను వెలికితీయడంలో నవ తెలంగాణ దినపత్రిక ముందుంటుంది. ప్రజల సమస్యలతో పాటు ఉన్నది ఉన్నట్టు రాసి ప్రభుత్వాలను ప్రశ్నించే దిశగా తమ వంతు బాధ్యతగా పనిచేస్తుంది. ఇలాంటి పత్రిక ఉండడం సంతోషం. అన్ని రకాల వార్తా కథనాలతో ప్రజల మన్ననలు పొందుతున్న పత్రిక. ఇలాంటి పత్రిక 9 వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యానికి పత్రికా సిబ్బందికి పేరుపేరునా శుభాకాంక్షలు.

రచనల్లో చిచ్చర పిడుగులు

- పద్య, కవిత రచన, నాటికలు, కథలు రాయడం కోమన్‌పల్లి విద్యార్థుల ప్రత్యేకత
- ధారళంగా రాయడం, పద్యాల పఠనంలో సత్తా చాటుతున్న చిన్నారులు




ప్రదానోపాధ్యాయులు కవిత, బట్టు శివాని

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని కోమన్‌పల్లి ఉన్నత పాఠశాల చిన్నారులు చదువుతోపాటు ఆటల పోటీలతోపాటు పలు సృజనాత్మక రచనలు చేస్తూ సత్తా చాటుతున్నారు.

ఒక్క విత్తు చాలు మొక్కలెన్నొ మొలుచు. స్ఫూర్తి ఒకటి చాలు శక్తినిచ్చు. చిన్నదీపమైన చీకట్లు తుంచయ. గంగ తల్లి మాట గొప్ప బాట.

"మాట మాటలాడు మధువు లొలుకునట్లు. మాట కఠినమైతే మదియు నొచ్చు మాట మంచిదైతే మరి జగముయు మెచ్చు గంగ తల్లి మాట గొప్ప బాట"

చందోబద్ధమైన ఈ ఆటవెలది పద్యాలు రాసింది కోమన్‌పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బట్టు శివాని. వందల పద్యాలు పఠనం కూడా చేయగల దిట్ట. రాగయుక్తంగా భావయుక్తంగా పద్య పఠనం చేస్తూ తెలుగు భాషపై ఎనలేని అభిమానాన్ని చాటుతున్నది. సొంతంగా శతక రచన చేస్తూ నైతిక విలువలు, దేశభక్తి, దైవభక్తిని తన పద్యాల ద్వారా చాటుతున్నది.

సృజనాత్మక రచనలు చేస్తూ..

పద్య రచన, కవితా రచన, నాటికలు , కథలు రాయడం....ప్రత్యేకంగా 7వ తరగతి నుండే సృజనాత్మక రచన ప్రవేశ పెట్టి పిల్లలు సొంతంగా వివిధ అంశాలపై రాయడం మాట్లాడటం చేసేలా ప్రోత్సహించడం వల్ల తెలుగులో ప్రతిభ కనబరుస్తున్నారు.

"పేగు బంధం అమ్మ...ప్రేమకు రూపం అమ్మ...జో కొట్టేది అమ్మ .. జోల పాడేది అమ్మ... గోరుముద్దలు పెట్టేది అమ్మ...గొప్పగ నన్ను పెంచింది అమ్మ .. సంస్కారాన్ని నేర్పింది అమ్మ. సాంప్రదాయాలు చెప్పింది అమ్మ ...మా అమ్మ. "అమ్మ మీద ప్రేమను అక్షరాల్లో పొదిగి కవిత అల్లిన ఈ చిన్నారి కొండూర్ విద్యశ్రీ. 8వ తరగతి చదువుతున్నది. చక్కని కవితలు అప్పటికప్పుడు రాయడంలో నేర్పరి. వందల పద్యాలు ధారాళంగా పఠనం చేస్తుంది. తెలుగులో వచన కవిత, పద్యం, లేఖ, వ్యాసం, నాటిక, కథ మొదలగు ప్రక్రియల్లో సొంత ఆలోచనలతో సందేశాత్మకంగా రాస్తుంది. శతక రచనకు శ్రీకారం చుట్టి తెలుగు భాషపట్ల తన మమకారాన్ని చాటుకుంటుంది.

8వ తరగతి విద్యార్థులు శతక రచన కోసం పద్యాలు రాస్తున్నారు. మా తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు విద్యార్థులకు సాహిత్య , సాంస్కృతిక అంశాల్లో ప్రత్యేక శిక్షణ నిస్తూ ప్రోత్సహిస్తున్నారు. **ప్రధానోపాధ్యాయు రాలు కవిత తెలిపారు.**

ప్రభుత్వ వ్యతిరేక విధానాల గొంతుక

- వాసు స్కూల్ కరస్పాండెంట్ కర్నాటి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నవతెలంగాణ దినపత్రికలో ప్రజా సమస్యల పైన గొంతెత్తు ప్రజల వైపు ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలను చేస్తూ, ప్రభుత్వం అవలంభించే వ్యతిరేక విధానాలకు గొంతుకలా ఉంటుంది. అనుక్షణం... ప్రజల వైపు ఉండే నవతెలంగాణ దినపత్రికకు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. వార్తల పదజాలం, భాష విధానం హృదయానికి హత్తుకునే విధంగానూ ఉంటుంది. వ్యక్తిత్వ వికాసం అంశాలు చేర్చితే అన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటుంది. విద్యార్థులకు, యువతకు సంబంధించిన అంశాలు అందులో ఉండడంతో, వ్యక్తిగత వికాసం చెందుతారు. వ్యక్తిత్వ వికాసం శీర్షికను జోడించాలి.

వృద్ధులకు 'లాలన'

- గడ్డం రాజారెడ్డి సేవా దృక్పథం
- అంకాపూర్‌లో వృద్ధాశ్రమం ఏర్పాటు

నవతెలంగాణ-ఆర్మూర్

కనిపెంచిన తల్లిదండ్రులు వృద్ధాప్యంలోకి వెళ్లిన తర్వాత వారికి ఆసరాగా ఉండాల్సిన సంతానం బాధ్యత తమది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్న రోజులివి. తమకంటూ గూడు, నీడ లేని అభాగ్యులు ఎందరో ఉన్నారు. వారికోసం మండలంలోని అంకాపూర్ గ్రామంలోగల గడ్డం సుశీల రాజిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాలన వృద్ధాశ్రమం ఏర్పాటుచేశారు. ఇది ఎందరో వయోవృద్ధులకు ఆశ్రయం కల్పిస్తుంది. కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్ బోధన్ తదితర ప్రాంతాలకు చెందిన 60 మంది వరకు వృద్ధులు ఇక్కడ ఉంటున్నారు. 16 సంవత్సరాల క్రితం భార్య సుశీల జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన చైర్మన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త గడ్డం రాజారెడ్డి ఈనెల పదవ తేదీ అనారోగ్యంతో మృతి చెందారు.

సేవ చేయడమే ధ్యేయంగా...



లాలన వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు గడ్డం రాజారెడ్డి స్వస్థలం జక్రాన్ పల్లి మండల కేంద్రం. కాగా తాను చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలని సదుద్దేశంతో 2023 ఫిబ్రవరి 23న పాఠశాల పునర్నిర్మాణం కోసం అంకురార్పణ చేశా రు. పాఠశాల స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్‌గా పైపుల రాజారెడ్డి, సభ్యులుగా పిడి ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులతో కమిటీని ఏర్పాటు చేసి అవిశ్రాంతంగా కృషి చేశారు. కోటి నగదును అందించగా వారి కుటుంబ సభ్యులు 75 లక్షలు అందించగా, మరికొంతమంది దాతలతో మూడు కోట్లతో పాఠశాలను అభివృద్ధి చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహతో పాఠశాలను ప్రారంభించారు. రాజిరెడ్డి సోదరి విజయ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అమృతలత గుత్ప గ్రామ సమీపంలోని అపురూప వెంకటేశ్వర ఆలయం నిర్మించి పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మలి దశలో...

మలి దశలో ఉన్న వృద్ధులకు సేవలు అదించేందుకు వృద్ధాశ్రమం స్థాపించి ప్రతి వారం వైద్య సేవలు సైతం అందిస్తున్నారు. ఆధార్ కార్డు, మూడు ఫోటోలు తీసుకొని వస్తే ఆశ్రమ నిర్వాకులు చేర్చుకుంటున్నారు. నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులకు సైతం ఒక 108 సహాయంతో చికిత్స సైతం చేస్తూ ఉమ్మడి జిల్లాల్లోనే లాలన వృద్ధాశ్రమం సేవ నిరతికి ప్రతీకగా నిలిచింది.



అంతర్ భూభాగంలో.. ఐదు అద్భుతాలు

- పర్యాటక కేంద్రంగా లింగంపేట్
- ప్రాచీన కట్టడాలకు పూర్వ వైభవం
- చివరి దశకు చేరుకున్న నాగన్నగారి మెట్ల బావి పనులు
- ఇన్ఫోసిస్ సంస్థ ముందుకు

నవతెలంగాణ-లింగంపేట్

త్వరలో లింగంపేట్ మండల కేంద్రం పర్యాటక కేంద్రంగా మారనుంది. చారిత్రక కట్టడాలకు లింగంపేట్ మండలం కేంద్రం పేరుగాంచింది. చరిత్రకు సంబంధించిన చిహ్నాలు నిలువెత్తుగా దర్శనమిస్తున్నాయి.

కామారెడ్డి జిల్లా కేంద్రానికి 28 కిలోమీటర్ల దూరంలో గల లింగంపేట్ మండల కేంద్రంలో నాటి పాపన్నపేట సంస్థానం నుంచి నేటి వరకు అనేక చరిత్ర కట్టడాలు అడుగడుగునా దర్శనమిస్తున్నాయి. ఎటు వైపు చూసిన పురాతన కట్టడాలు, చారిత్రక కట్టడాలు ఉన్నాయి. లింగంపేట్ చుట్టూ పచ్చని పంటలతో పర్యాటకులకు కనువిందు చేస్తుంది. లింగంపేట్ మండల కేంద్రంలో వైశ్యులు వంద గోత్రాలు కలిగి ఉండడంతో నూతనంగరు ఆలయాల్లో ఉన్నట్టు పూర్వీకులు చెప్పిన ఆనవాళ్ల ఇప్పటికీ ఉన్నాయి. మండల కేంద్రంలో వైశ్యుల అధికంగా ఉండడంతో వినాయకుని ఆలయాలు, రామాలయం, హనుమాన్ ఆలయం, వెంకటేశ్వర ఆలయం, ఇతర ఆలయాలు దర్శనమిస్తున్నాయి. పాపన్నపేట సంస్థానాధిష్ఠులు లింగమాంబ దేశాయ్ పేరుతో లింగంపేట్ గ్రామానికి పేరు వచ్చిందని పూర్వీకులు చెబుతున్నారు. సంస్థానాధికారాలు నామకరణంతో చేసినటువంటి లింగంపేట్ నేడు చారిత్రక కట్టడాలకు త్వరలోనే రూపు రేఖలు దిద్దుకునే అవకాశం ఉంది. ఇన్ఫోసిస్ సంస్థ నిర్వాహకులు ఇటీవల లింగంపేట్ మండల కేంద్రంలోని చారిత్రక కట్టడాలను పూర్వీకుల కట్టడాలను సందర్శించారు. వాటికి సంబంధించినటువంటి చరిత్రను ఆడవాళ్లను గుర్తించారు. ఆనాటి పాపన్నపేట సంస్థానాధి లింగ మంబ దేశాయ్ హయంలో నిర్మాణం చేపట్టిన స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల మెట్ల బావి జిల్లాలోని చారిత్రక కట్టడాలు అనువైన అపురూప దృశ్యాలు మండలంలో కనిపిస్తున్నాయి.



నాగన్నగారి మెట్లబావి

అంతర్ భూభాగంలో ఐదు అద్భుతాలు..

లింగంపేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో గల నాగన్నగారి మెట్ల బావి అంతర్ భూభాగంలో ఐదు అద్భుతాలను దర్శనమిస్తున్నాయి. ప్రాచీన కట్టడం నేటికీ చెక్కు చెదరలేదు. భూమిపై బాగా అభివృద్ధి అయిదు అంతస్తులు భూగర్భంలో ఆనాడు పాపన్నపేట సంస్థానాధీశురాలు లింగమాంబ దేశాయి నిర్మాణం చేపట్టడంతో వాటిని వివిధ చిత్రాలతో నిర్మించబడింది. దీనిని ఏనుగుల బావి అని పిలుస్తారు. పాపన్నపేట సంస్థానాధీశురాలు లింగమాంబ దేశాయ్ తన సైన్యంతో ఈ ప్రాంతంలో సంచరిస్తూ ఏనుగులకు, గుర్రాలకు దప్పిక తీర్చడానికి అప్పట్లో ఈ బావిని నిర్మాణం చేపట్టినట్లు పూర్వీకులు చెబుతున్నారు. అంతేకాకుండా భూగర్భజలాలు పెరుగుదలకు, వ్యవసాయానికి సాగునీరు అందించడానికి, సైనికులు ఏనుగులు, గుర్రాలు సేద తీర్చడానికి ఉపయోగించే వారంటున్నారు. నేడు మెట్ల బావి ఇన్ఫో సంస్థ ముందుకు రావడంతో ప్రాచీన కట్టడమైన మెట్ల బావి పునర్నిర్మాణంతో రూపురేఖలు దిద్దుకుంటుంది. మెట్ల బావి పనులు చివరి దశకు చేరుకుంటున్నాయి. వేగవంతంగా కొనసాగుతున్నాయి త్వరలో పర్యటకులకు దర్శనమివ్వబోతుంది. భావితరాలకు గుర్తుండేలా సంస్థ నిర్వాహకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లక్షల రూపాయల వ్యయంతో మెట్ల బావిని పునర్ నిర్మాణం చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 17 బావిలుండగా.. ఇందులో లింగంపేట్‌లోని మెట్ల బావికి చాలా ప్రాముఖ్యత ఉంది.

గాలికి ఊగే ధ్వజ స్తంభం.. ఆసియాలోనే రెండవది

మండల కేంద్రంలోని నగరేశ్వర ఆలయం ముందు గాలికి ఊగే ధ్వజ స్తంభం పాపన్నపేట దొరసాని సంస్థానంలో నిర్మాణం చేపట్టారని పూర్వీకులు చెబుతున్నారు. ఇది ఆసియా ఖండంలోనే రెండో స్తంభంగా పేరుగాంచింది. అంతేకాకుండా తిరుపతి నుంచి వచ్చే పర్యాటకులు సైతం ఆసక్తితో గాలికి ఊగే ధ్వజస్తంభాన్ని తిలకిస్తుంటారు. గాలికి స్తంభాన్ని చూసి వింత అనుభూతి పొందుతారు. 25 మీటర్ల ఎత్తు ఉన్న స్తంభం చిన్నపిల్లలు ఊపినా.. ఈదురుగాలులు వీచిన అది ఊగుతుంది. ధ్వజ స్తంభం అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమ్సేన్ సందర్శించారు. అదేవిధంగా ఇతర దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ, లండన్, అమెరికా, జపాన్‌తో పాటు తదితర దేశాలకు చెందిన పర్యాటకులు గాలికి ఊగే గజ స్తంభాన్ని ఆసక్తితో చూడడానికి వస్తారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2012 పాదయాత్రలో భాగంగా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ర్యాలీలో భాగంగా ధ్వజ స్తంభాన్ని తిలకించారు. అంతేకాకుండా పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు సందర్శిస్తున్నారు.



నాగేశ్వర ఆలయం ఎదుట గాలికి ఊగే ధ్వజస్తంభం

గుట్టపై సొరంగ మార్గం.. నీటి కొలను..

మండల కేంద్రంలోని జోగినాథ్ గుట్టపై నేటికీ సొరంగ మార్గం ఉందని చరిత్రకారులు చెబుతున్నారు. గ్రామానికి ఆనుకుని ఉన్న గుట్టపై జగన్నాథుని ఆలయం ఉంది. ఆలయంలో పరమశివుడు దర్శనమిస్తున్నాడు. అప్పటి సంస్థానాధీశురాలు పాపన్నపేట దొరసాని లింగమాంబ దేశాయ్ ఆలయంలో కొలను నీటితో ప్రత్యేక పూజలు నిర్వహించేవారని చరిత్రకారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రి ఉత్సవాలు నేటికీ ఆలయంలో నిర్వహిస్తున్నారు. ఆలయ సమీపంలో సొరంగ మార్గం మెదక్ కిల్లవరకూ నాటి సమర స్థానాధికారాలు శత్రువుల బారిన పడకుండా ఉండేందుకు విశ్వ సొరంగ మార్గం ద్వారా పాపన్నపేట వరకు చేరుకునే వారని వారంటున్నారు. గుట్టపై నుంచి ఎటువైపు చూసినా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు చుట్టుపక్కల పచ్చని చెట్లు ఉండటంతో పర్యాటకులు నేటికీ గుట్టపైకి వస్తుంటారు. కొలనులో ఎండాకాలం సైతం నీరు ఉండడం చరిత్రకు నిదర్శనం. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ సమీపంలో ఉన్న రామాలయం చారిత్రక కట్టడాలు ఆనవాళ్ల ఉన్నాయి. ఈ ఆలయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త రామలింగం గుప్త వారి కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ పనులు నిర్మాణం చేపట్టడంతో ఆలయం నేటికీ వైభవాన్ని సంతరించుకుంది.

దశలవారీగా పునర్నిర్మాణం

లింగంపేట్‌లో నేటికీ చారిత్రక కట్టడాలు ఉన్నాయి. వాటిని మా సంస్థ ఆధ్వర్యంలో పరిశీలించాం. దశలవారీగా చారిత్రక కట్టడాల రూపకల్పనకు సంస్థ ముందుకు వచ్చింది. ఇప్పటికే మెట్ల బావి వద్ద పనులు పూర్తి చేశాం. త్వరలోనే మిగతా శిథిలావస్థకు చేరిన ఆలయాల గోపురాలు, గజ స్తంభం పునర్నిర్మాణం చేపట్టడానికి ముందుకు వస్తున్నాం. లింగంపేట్ త్వరలోనే పర్యాటక కేంద్రంగా మారనుంది.

– కల్పనా రమేష్, ఇన్ఫోసిస్ సంస్థ చైర్మన్



జోగినాథ్ గుట్ట



లొంక

ఆకట్టుకునేలా అవంతి చిత్రాలు

- చిత్రకళలో రాణిస్తున్న యువతి
- డ్రాయింగ్‌లో డిప్లొమా పూర్తిచేసి

నవతెలంగాణ-బోధన్

ఆమె కుంచె పడితే అద్భుతమైన చిత్రాలు ఆవిష్కరిస్తాయి. ఆమెకు చిన్నప్పటి నుంచి చిత్రాలు గీయడం అంటే మహా సరదా. అలా చదువుకుంటూనే పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ నేర్పిన మెళకువలతో ఎన్నో చిత్రాలను అవలీలగా గీయడంలో ప్రతిభావంతురాలయింది అవంతి.

బోధన్ పట్టణానికి చెందిన అవంతిది



నిరుపేద కుటుంబం. రెక్కాడితేగాని కుటుంబం గడవని పరిస్థితి. అయినా కూడా కూతురికి చిత్రాలు గీయడంలో ఉన్న శ్రద్ధను గమనించి ఆమెను ఆమె తల్లి కాశవ్వ ప్రోత్సహించింది. అలా తల్లి ప్రోత్సాహంతో నేడు డ్రాయింగ్ టీచర్ కోర్సు పూర్తి చేయగలిగింది అవంతి. కుటుంబంలో ఎన్ని ఇబ్బందులు ఉన్న చదువుకుంటూనే తన తల్లితో కూలీ పనులు చేస్తూ చిత్రకళలో రాణించింది. బొమ్మలు గీయడంలో ఉన్న మక్కువతో డ్రాయింగ్ లోయర్ పరీక్షలకు హాజరై పాసయ్యింది. దాంతో ఆమెలో మరింత నమ్మకం ఏర్పడింది. ఆ నమ్మకంతో డ్రాయింగ్ హయ్యర్ పరీక్ష రాయడానికి సిద్ధమై అది కూడా పాసయ్యింది. గత వేసవి సెలవుల్లో డ్రాయింగ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ కోర్సు పూర్తి చేసి డిప్లొమా కోర్సు పూర్తి చేసింది.



బొమ్మలు గీస్తున్న అవంతి

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ..

వరంగల్ వేదికగా ఓ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్ర కళా పోటీలలో పాల్గొన్న అవంతి నంది చిత్రాన్ని గీసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచింది. అలా చిత్ర కళలో గుర్తింపు సాధించడంతో ఆమెలోని ప్రతిభ అందరికీ తెలిసింది. దాంతో ఆమెలోని ప్రతిభను గుర్తించిన స్థానిక కాలనీవాసులు జగ్జీవన్ రాంజయంతి సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఆమెను ఘనంగా సన్మానించారు. తల్లిచాటు బిడ్డగా పెరిగిన అవంతిలోని ప్రతిభ పత్రికల్లో రావడంతో బయటి ప్రపంచానికి తెలిసింది. ఉన్నత విద్య చదవాలనే కోరిక ఉన్నా.. ప్రస్తుతం డిగ్రీ చదవడానికి ఆర్థిక ఇబ్బందుల వలన చదువుకు దూరమయ్యేలా ఉంది ఆర్టిస్టు అవంతి పరిస్థితి.



బొమ్మలు గీయడం అంటే చాలా ఇష్టం



నాకు చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడం అంటే చాలా ఇష్టం. దాంతో మా డ్రాయింగ్ టీచర్ల సహకారంతో అందులో మెళకువలు నేర్చుకున్నాను. అలాగే డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు రాసి డ్రాయింగ్ టీటీసీ పూర్తి చేశాను. రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలలో పాల్గొని ఫస్ట్ వచ్చాను. జీవితంలో గొప్ప ఆర్టిస్టుగా ఎదగాలనేది నా ఆశయం. నాకు ఇప్పటి వరకు నా వెన్నంటే ఉండి సహకరించిన అందరికీ రుణపడి ఉంటాను.

– అవంతి, ఆర్టిస్ట్.

సోషల్ మీడియా ముప్పు

- ఫేక్ డీపీలు పెడుతూ యువతులకు వల
- అధిక డబ్బు ఆశకు సైబర్ నేరాలకు గురవుతున్న యువకులు

నవతెలంగాణ-కామారెడ్డి



నేటి యుగంలో మొబైల్ ఫోన్ ఎంత ఉపయోగవెూ అంతే ప్రమాదకరంగా మారుతోంది. ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ ఫోను లేనిది ఏ కుటుంబము లేదు అంటే అతిశయోక్తి కాదు. ప్రజలు మొబైల్ ఫోన్‌కు అంతలా కనెక్ట్ అయిపోయారు. అతిగా వాడడంతో అది ప్రమాద కరంగా మారుతుంది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సోషల్‌మీడియా యాప్‌లకు అలవాటు పడి అందులో పరిచయాలు ఏర్పడి యువత మోసపోతున్నారు. కామారెడ్డి పట్టణానికి చెందిన యువతి ఇన్‌స్టాలో పరిచయం అయిన వ్యక్తితో పరిచయం పెంచుకొని పెళ్లి చేసుకుందామనే వరకు వచ్చి తీరా అతడు ఉన్నచోటికి వెళ్లేసరికి అతను వద్దుడు. అతను యవ్వనంలో ఉన్నటువంటి ఫోటోలు పెట్టి ట్రాప్ చేశాడు. దీంతో అమ్మాయి కంగుతిని వెంటనే తిరిగి ఇంటికి వచ్చేసింది. ఇలాంటి పరిస్థితి మరో అమ్మాయికి ఎదురైది. మరోఘటనలో ఫేస్‌బుక్‌లో వ్యక్తితో పరిచయం పెంచుకోవడంతో ఆమె అతను చెప్పిన చోటికి వెళ్లి అతని కోసం వెయిట్ చేయగా అతను ఎంతకిరాలేడు. అప్పటికే రాత్రి కావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చి పోలీసుల ద్వారా తన ఇంటికి చేరుకుంది. ఇలాంటి ఘటనలు కోకొల్లలు తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం ఆగస్టు 31, 2024 www.navatelangana.com

వడ్డీ వ్యాపారి హత్య కేసులో నిందితులు అరెస్టు

నవతెలంగాణ-కామారెడ్డి



నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఈనెల 27 మంగళవారం ఉదయం వడ్డీ వ్యాపారైన పాత విశ్వనాథంపై దాడి చేసి హత్య కేసులో నిందితులను శుక్రవారం అరెస్టు చేసి జైలుకు పంపినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం జరిగిన పాత విశ్వనాథం హత్య కేసు లో నేరస్తులైన లక్ష్మీబాయి, ఆమె అల్లుడు రాజశేఖర్, పోచయ్య, జంగం శంకరప్ప అను నలుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసి న్యాయస్థానం లో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో నర్సుమృతి

- సెవెన్‌హిల్స్ ఆస్పత్రి, పోలీస్‌స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)



ప్రయివేటు ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న నర్సు అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో శుక్రవారం చోటుచేసు కుంది. కాగా నర్సు మృతిపట్ల కుటుంబీకులు, బంధువులు సదరు సెవెన్ హిల్స్ ప్రయివేటు ఆస్పత్రి ఎదుట, పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామానికి చెందిన మమత (23) బాన్సువాడ పట్టణంలోని చైతన్య కాలనీలో అద్దెకుంటూ బాన్సువాడ సెవెన్‌హిల్స్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తుంది.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

రైతు భరోసా
డబ్బులు జమ చేయాలి

- రైతు కూలీలకు ఇచ్చిన హామీ నెరవేర్చి, రైతాంగ సమస్యలను పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా డబ్బులు ఎకరానికి 15 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ అర్హులైన రైతులందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రూ.2 లక్షల రుణమాఫీకి ఇంకా అర్హులైన రైతులందరికీ రావడం లేదని ఏదో ఒక సాకుతో రుణమాఫీ కాలేదని రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రూ.26 వేల కోట్లు, రైతు భరోసాకు రూ.15 వేల కోట్లు, కేటాయింపులు చేసినట్టు చెప్పినా ఇంకా రైతు భరోసా డబ్బులు జమ చేయడం లేదని తెలిపారు. కావున వెంటనే రైతు భరోసా డబ్బులు జమ చేయాలన్నారు. రైతు రుణమాఫీలో కొంత మంది అర్హులకు రుణాలు రద్దు కావడం లేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కటాఫ్ తేదీలోపు రుణాలు తీసుకున్నవారందరికీ వర్తింపజేయాని డిమాం చేశారు. ధరణి లోపాలను సరిచేయడానికి మార్చి 1 నుండి 20 వ తేది వరకు విచారణ జరిపినప్పటికి లోపాలతో ఇబ్బంది పడుతున్నవారికి సమస్య పరిష్కారం కాలేదన్నారు. అలాంటి రైతులను గుర్తించి వెంటనే రుణమాఫీ చేయాలన్నారు.

క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం సన్నధాన్యానికే బడ్జెట్‌లో పరిమితం చేసిందన్నారు. 33 రకాల సన్నధాన్యం వంగడాలను విడుదల చేసి వారికి మాత్రమే బోనస్ ఇస్తామనడం సరికాదన్నారు. రాష్ట్రంలో 70 శాతం వరిసాగు భూమి 'గ్రేడ్ ఏ' రకాలు వేస్తారు. అందువలన బోనస్‌ను సన్నధాన్యంతోపాటు అన్ని గ్రేడ్‌లకు వర్తింప చేయాలి. మార్కెట్‌లలో ధాన్యానికి రక్షణ ఉండే విధంగా ప్లాట్‌ఫారాలు, టార్పాలిన్స్ అందుబాటులో పెట్టాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారనీ, అవసరమైన చోట కోల్డ్‌స్టోరేజీల నిర్మాణం చేయాలి. రైతు కూలీలు లకు ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయలు వేంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చోరువ చూపాలని లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, కొత్త నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల భద్రత, ఆరోగ్య
పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలి

- సేఫ్టీ కిట్లు అందించి వినియోగింపజేయాలి
- డంపింగ్ యార్డును సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కలెక్టర్, మున్సిపల్ కమిషనర్



ఆస్పత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం శివారులో గల చెత్త డంపింగ్ యార్డును కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. యంత్రాల పనితీరును కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేశారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను తెలుసుకున్నారు. చెత్తను శుద్ధి చేసే ప్రక్రియలో పాల్గొంటున్న కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవసరమైన సేఫ్టీ కిట్లు అందించి వాటిని తప్పనిసరిగా వినియోగించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెత్తను సేకరించే సమయంలోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా తరలించాలని, ఈ మేరకు ప్రజలలోనూ అవగాహన పెంపొందింపజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

డెంగ్యూ రాపిడ్ కిట్స్ అందుబాటులో ఉంచాలి

జిల్లా కేంద్రంలోని సీతారాంనగర్ కాలనీలో గల అర్బన్ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు.

ఆసుపత్రిలోని రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. మధుమేహం నిర్ధారణ, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు సంబంధించిన రాపిడ్ కిట్స్ ను పరిశీలించి, అన్ని సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని వైద్యులను ఆరా తీశారు.

రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారం రాథోడ్, డాక్టర్ అంజన తదితరులు ఉన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రాల
ఆకస్మిక తనిఖీ

- ఆస్పత్రిలో రోగులకు ఐవీలతో దర్శనం
- నిబంధనలకు విరుద్ధంగా సెంటర్‌లలో బెడ్లు
- పొంతన లేని సర్టిఫికెట్లు, డాక్టర్ చీటీలు
- తనిఖీలతో మూసేసుకున్న ఇతర సెంటర్‌లు



జంగంపల్లిలో క్లినిక్‌ను సీజ్ చేసిన వైద్యాధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీలు చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ యేమిమా పట్టణ కేంద్రంతో పాటు రామేశ్వర్ పల్లి గ్రామంలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రథమ చికిత్స కేంద్రాలలో రోగులకు ఐవీలు పెట్టడం, బెడ్లు, కాళీ ఐవి బాటిళ్ల దర్శనం ఇవ్వడంతో మెడికల్ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్.ఎం.పి, పి ఎం పి సర్టిఫికెట్లు, రోగులకు డాక్టర్లు రాసే మెడికల్ ప్రిస్క్రిప్షన్ పైన పొంతనలేని డెసిగ్నేషన్లు ఉండడాన్ని మెడికల్ అధికారులు గమనించారు. కొన్ని ఆస్పత్రులలో వైద్యులు లేకపోవడంతో ఆస్పత్రిని తనిఖీ చేయగా ఐవి బాటిల్లు, బెడ్లు, కాళీ ఐవి బాటిల్లు దర్శనమిచ్చాయి. రక్త పరీక్షలు చేసే కేంద్రాన్ని పరిశీలించగా అర్హత లేని వ్యక్తులు పరీక్షలు చేయడాన్ని గుర్తించారు. డాక్టర్ సర్టిఫికేట్ ఆస్పత్రిలో లేకపోవడం పరిశీలించి తనిఖీలు చేసిన ఆస్పత్రిలో పూర్తి వివరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమర్పించాలని సూచించారు. తనిఖీలు చేస్తున్న సమయంలో సమాచారం తెలుసుకున్న మిగతా ఆర్.ఎం.పి, పిఎంపి లు తమ క్లినిక్‌ను మూసేసి వెళ్లిపోయారు.



తనిఖీల నేపథ్యంలో క్లినిక్‌కు, మెడికల్‌కు తాళం

ఈ సందర్భంగా మెడికల్ అధికారి యేమిమా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని, తనిఖీలు చేసి సంబంధించిన సర్టిఫికెట్, చికిత్స వివరాలు పూర్తి నివేదిక జిల్లా అధికారులకు సమర్పించ నున్నట్టు తెలిపారు. ఆస్పత్రి మూసేసి వెళ్లిపోయిన వైద్యులు తప్పనిసరిగా తనిఖీలు చేయనున్నట్టు తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాల పూర్తి వైద్యసేవల వివరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమర్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రథమ చికిత్స



క్లినిక్‌లో రోగికి ఎక్కిస్తున్న గ్లూకోజ్‌ను పరిశీలిస్తున్న అధికారి

కేంద్రాల వివరాలు పరిశీలించి ఏ సమయంలోనైనా తనిఖీలు చేయవచ్చని తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాల వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేయరాదని, కేవలం ప్రథమ చికిత్స కేంద్రాలకు మాత్రమే పరిమితి వైద్యం చేయాలని అంతకు మించి వైద్యానికి సమీపంలోని ప్రాం:మిక ఆరోగ్య కేంద్రానికి లేదా జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ ఆస్పత్రికి పంం ంచాలని సూచిం చారు. ఈ తని ఖీలలో హెచ్ఈవో వెంక టరమణ, వైద్య సిబ్బంది ఉన్నారు.


జంగంపల్లిలో 3 క్లినిక్‌లు సీజ్

రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న జంగంపల్లి గ్రామంలో మెడికల్ ఆఫీసర్ విజయ మహాలక్ష్మి ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో ఉన్న 6 ప్రథమ చికిత్స కేంద్రాలు ఉండగా 3 ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డి ఎం ఎల్ టి సర్టిఫికెట్ , ఆయుర్వేదిక్ సర్టిఫికెట్ ఉండడం, రెన్యూవల్ లేని ఆర్.ఎం.పి, పి ఎం పి సర్టిఫికెట్ ఉండడం, నిబంధనలకు విరుద్ధంగా ఐ వి, ఇంజక్షన్లు చేస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను గుర్తించి సీజ్ చేసినట్టు తెలిపారు. తనిఖీల సమయంలో సమాచారం తెలుసుకున్న మిగతా ప్రథమ చికిత్స కేంద్రాలు మూసేసినట్టు తెలిపారు. ఈ తనిఖీలలో పంచాయతీ కార్యదర్శి బాబు, సూపర్వైజర్ మంజూర్, గంగమణి, వినోద, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఇంటర్‌లో అడ్మిషన్
డిలీట్ ఆప్షన్

- ఇతర కాలేజీల్లో చేరేందుకు అవకాశం
- జిల్లా ఇంటర్ విద్య అధికారి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు, ఇతర అన్ని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్‌లో చేరి ఇతర కళాశాలలో చేరేందుకు గాను డిలీట్ ఆప్షన్ ఆగస్టు 31వ తేదీ ఒకరోజు మాత్రమే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు లేదా ప్రిన్సిపాల్‌లు తమ కళాశాలల్లో చేరిన విద్యార్థులు ఇతర కళాశాలలో చేరడానికి విద్యార్థుల కోరిక మేరకు అడ్మిషన్ డిలీట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తమ ఇష్టమైన కళాశాలలో లేదా ఇతర గ్రూపులోకి చేరడానికి అవకాశం కల్పించాలని ఆదేశించారు. ప్రైవేట్ యాజమాన్యాలు, ప్రిన్సిపాల్ లు విద్యార్థుల డిలీట్ ఆప్షన్ చేయకుండా వారి వద్ద ఫీజులు వసూలు చేయడం గానీ, ఇతర ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్య అధికారి హెచ్చరించారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో అడ్మిషన్ పొందడానికి సెప్టెంబర్ ఏడవ తేదీ వరకు ఇంటర్ బోర్డు పొడిగించిందని ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో చేరాడానికి పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన, మైనారిటీ విద్యార్థులందరూ సెప్టెంబర్ 7వ తేదీ వరకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మూసిఉన్న కంటివైద్య శిబిరం

ప్రభుత్వ ఆస్పత్రిలో కంటివైద్యులేరి..?

- ప్రతి శుక్రవారం కంటివైద్య శిబిరం..
- మూడు వారాలుగా అందుబాటులో లేని వైనం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వర్తిస్తున్న కంటి వైద్య నిపుణులు భాస్కర్‌రెడ్డి సిక్‌లీవ్‌లో ఉండగా.. సదరు డాక్టర్ ప్లేస్‌లో మరొకరికి బాధ్యతలు ఇవ్వకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. పిట్లం మండలం వ్యాప్తంగా గ్రామాల కంటి సమస్యల బాధితులు ప్రతి శుక్రవారం కంటి సమస్యల పరీక్షలు నిర్వహించుకుని మోతి బిందు, దృష్టిలోపం జబ్బుల నిర్ధారణ చేసుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ మూడు వారాలుగా కంటి వైద్యులు లేకపోవడంతో చికిత్సకు దూరమవుతున్నారు. వర్షాకాలం రీత్యా డెంగ్యూ, చికెన్ గున్యా , విష జ్వరాలు , కంటి జబ్బులు పట్టి పీడిస్తున్న తరుణంలో డాక్టర్లు విధి నిర్వహణ ఎగ్గొట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అయినప్పటికీ ప్రతి శుక్రవారం అధిక సంఖ్యలో ప్రభుత్వాసుపత్రి కంటి వైద్య గది (రూమ్) చుట్టూ ప్రదక్షిణలు నిర్వహిస్తున్నామని , తమగోడును ఎవరితో చెప్పుకోవాలని , పరిష్కరించే నాతులేరని పలువురు కంటి సమస్య బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి రెగ్యూలర్ వైద్యులు వచ్చే వరకు ఇతర వైద్యులను సర్దుబాటు చేయాలని కోరుతున్నారు.

బాన్సువాడ సబ్ కలెక్టర్‌గా కిరణ్మయి

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)



సబ్ కలెక్టర్‌కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పలువురు

బాన్సువాడ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా కొప్పిశెట్టి కిరణ్మయి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఐఏఎస్ 2022 బ్యాచ్‌కు చెందిన కిరణ్మయి బాధ్యతలు చేపట్టారు. బాన్సువాడ డివిజన్ కార్యాలయానికి నూతన సబ్ కలెక్టర్ వస్తున్నారనే సమాచారంతో డివిజన్ పరిధిలో ఉన్న పది మండలాల తహసిల్దార్లు, గిర్దవార్లు , మున్సిపల్ అధికారులు పలు శాఖ ఇంజనీర్ అధికారులు వచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. బాన్సువాడ ఆర్డీవోగా విధులు నిర్వహించిన రమేష్ రాథోడ్ ను సిసిఎల్ కు అటాచ్ చెయ్యాలని ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీనితో బాన్సువాడకు సబ్ కలెక్టర్‌గా కిరణ్మయి నేడు మధ్యాహ్నం బాన్సువాడ డివిజన్ కార్యాలయం చేరుకొని ఆర్డీవో రమేష్ రాథోడ్ నుంచి సబ్ కలెక్టర్‌గా కిరణ్మయి బాధ్యతలు స్వీకరిస్తారు. పుష్పగుచ్ఛాలు స్వీకరించిన అనంతరం పరిధిలో ఉన్న తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులతో పరిచయ వేదిక, సమావేశం నిర్వహించారు. బాన్సువాడ డివిజన్ కార్యాలయానికి సబ్ కలెక్టర్ కిరణ్మయిగా పదవి బాధ్యతలు స్వీకరించేందుకు బాన్సువాడకు వచ్చే ముందు బీర్కూర్ మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాన్సువాడ డివిజన్ కార్యాలయంకు చేరుకొని 10 మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులతో పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

మూడు డెంగ్యూ కేసులు నమోదు

నవతెలంగాణ-రామారెడ్డి/ఆర్మూర్

మండల కేంద్రంలో శుక్రవారం మూడు డెంగ్యూ కేసులు నమోదైనట్లు రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సురేష్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు ఏసన్న పల్లి లో ప్రత్యేక అధికారి డాక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో తిరుపతి రెడ్డి తో కలిసి వైద్యులు సురేష్ గ్రామ పారిశుధ్య పనులను పరిశీలిస్తూ, ఇంటింటి వైద్య సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, దోమలను అరికట్టడానికి దోమతెరలు, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వంటివి వాడాలని సూచించారు. రెండు మూడు రోజుల కంటే



ఆరోగ్య సర్వే చేపడుతూ ఇంటింటా అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎక్కువ రోజులు జ్వరం కలిగి ఉన్న రోగి వెంటనే ప్రభుత్వ దావకాన ను సంప్రదించాలని, సూచించారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ డివిజన్‌లో 34 డెంగ్యూ కేసులు

- డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ రమేష్

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ డివిజన్‌లో 34 డెంగ్యూ కేసులు నమోదు అయినట్టు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ తెలిపారు. పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ లో శుక్రవారం ఆయన మాట్లాడారు. డివిజన్ వ్యాప్తంగా నమోదైన డెంగ్యూ కేసుల్లో ఎవరికి మరణం సంభవించలేదని తెలిపారు. ఎవరికి ప్లేట్లెట్స్ ఎక్కించాల్సిన అవసరం రాలేదని అన్నారు. చికిత్స అందజేస్తున్నట్టు తెలిపారు. జ్వరం వస్తే సకాలంలో వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

ప్రేమపెండ్లికి నిరాకరించిన పెద్దలు

- యువకుడు ఆత్మహత్య..
- విషయం తెలిసి ఆత్మహత్యాయత్నం చేసుకొని ఆస్పత్రిలో చేరిన యువతి

నవతెలంగాణ-ఎడపల్లి



మృతిచెందిన దీపక్

ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెండ్లి చేసుకొని ఒకరినొకరు జీవితాంతం తోడుగా ఉంటూ జీవించాలని అనుకున్నారు. కానీ కులం వేరు కావడంతో పెద్దలు పెండ్లికి నిరాకరించారు. దీంతో మనస్తాపానికి గురై యువకుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న యువతి సైతం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా.. అక్కడున్న వారు గమనించి హుటాహుటిన నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషాదకర ఘటన ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని పోచారం గ్రామానికి చెందిన దీపక్(20) అదే గ్రామానికి చెందిన యువతి గత కొన్నేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం ఇరు కుటుంబీకులకు తెలియడంతో కులాలు వేరు కావడంతో వారించారు. పెండ్లి చేసేందుకు నిరాకరించారు. దీంతో యువకుడు శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన యువతి సైతం ఇంట్లో చున్నీతో ఉరేసుకోగా.. అక్కడున్న వారు గమనించి నిజామాబాద్ జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతుంది. యువకుడి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

10
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శనివారం | ఆగస్టు 31, 2024 | www.navatelangana.com

రైతు కుటుంబాల వివరాలు సేకరణ

నవతెలంగాణ - మాక్లూర్


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

మండలంలోని మాణిక్ బండార్ గ్రామంలో గల గ్రామ పంచాయతి కార్యాలయంలో క్రాప్ లోన్ ఫ్యామిలీ గ్రూపింగ్ డేటా సరళిని శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేయటం జరుగుతుందని, రుణ మాఫీ అందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో రైతు కుటుంబీకుల వివరాలను నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ అందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పద్మ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ లో గల మన్న చర్చి సభ్యులు, పాస్టర్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మన్న చర్చి సభ్యులు

జాబ్ మేళాలో విద్యార్థుల హాజరు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో విభాగాధిపతి డాక్టర్ ఏ నాగరాజు పర్యవేక్షణలో హెటిరో డ్రగ్స్ కంపెనీ హైదరాబాద్ ప్రతినిధులు దుర్గ ప్రసాద్, రంగారెడ్డి పాల్గొని 2022- 24 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో కాకతీయ, ఉస్మానియా, జేఎన్టీయు,మహారాష్ట్ర, కేరళ యూనివర్సిటీలకు చెందిన 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ నిర్వహించిన రాత పరీక్ష, మౌఖిక పరీక్ష లో ఉత్తీర్ణత సాధించిన దాదాపు 35 మంది విద్యార్థులకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పాత నాగరాజు నియామక పత్రాలను అందజేశారు. ఈ ప్రక్రియలో ఎక్కువమంది తెలంగాణ యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు ఎంపిక కావడం పట్ల రిజిస్ట్రార్ యాదగిరి సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మిగతా 100కు 100 శాతం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మిగిలిన కంపెనీలను సంప్రదించి భవిష్యత్తులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ అరతి, డాక్టర్ బి సాయిలు, డాక్టర్ బాలకిషన్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ డేనియల్, డాక్టర్ సురేష్, నాగేంద్రబాబు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహ దాత కుటుంబ సభ్యులకు సన్మానం


కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జక్రాన్ పల్లి

మండలంలోని బాల్నగర్ గ్రామపంచాయతీ పాఠశాలలో సొంత డబ్బులతో సరస్వతి విగ్రహాన్ని కొనుగోలు చేసి శుక్రవారం పాఠశాలలో ప్రతిష్ఠ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ పులిహోర పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విగ్రహదార కొమరి రాజు దంపతులకు నూతన వస్త్రాలను అందజేస్తూ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాపూర్ మాజీ ఉపసర్పంచ్ అప్పాల అరుణ్ హాజరై మాట్లాడుతూ మొన్న గాంధీ విగ్రహ ధాతగా, స్కూల్లో సరస్వతి విగ్రహ దాతగా ముందుకు వచ్చి బాలానగర్ గ్రామానికి ఎన్నో సేవలు అందిస్తున్న మీకు మీ కుటుంబ సభ్యులకు ముందు ముందు మంచి పదవులు పొందాలని బాలానగర్ గ్రామానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలనీ కోరారు. కార్యక్రమంలో బాలనగర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

- డిఎల్‌పిఓ శ్రీనివాస్
- డెంగ్యూ జ్వరాలపై ఆరా


మాట్లాడుతున్న డి.ఎల్.పి.ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా పరిశుభ్రత పాటించాలని తాండలో వస్తున్న డెంగ్యూ జ్వరాలతో జాగ్రత్తగా ఉండాలని డిఎల్పిఓ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం ఇందల్ వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల చాంద్రాయన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలోని రూప్ల నాయక్ తండాలో డిఎల్‌పిఓ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గ్రామంలో వస్తున్న డెంగ్యూ జ్వరాలపై ఆరా తీశారు. పరిసరాల పరిశుభ్రత, సానిటేషన్ వివరాలను మండల పరిషత్ ఆఫీసర్ రాజ్ కాంత్ రావును అడిగి తెలుసుకున్నారు . ప్రజలకు సరఫరా చేసే తాగునీటిని క్లోరినేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. మురికి కాలువలు వెంటనే శుభ్రపరచాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ సంతోష్ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సావిత్రి, ఉదయ, ఆనంద్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవ తెలంగాణ - బాల్కొండ

మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన కొడిచెర్ల రామకృష్ణ 60 వేల రూపాయలు, వజీరా బేగం 17500 రూపాయల చెక్కులను బాధితులకు అందజేసినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ యూనుస్, కుందారపు శ్రీనివాస్, సయ్యద్ అన్వర్, మేక సతీష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణ

నవతెలంగాణ - బాల్కొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద బాల్కొండ ఉమ్మడి మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు. సెప్టెంబర్ 2 , 4 తేదీల్లో క్రీడలు జరుగుతాయని పేర్కొన్నారు. క్రీడా ప్రారంభోత్సవం రోజు ముఖ్యఅతిథిగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు.

తప్పిదాలు లేకుండా ఓటరు జాబితా రూపొందించండి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్

నవతెలంగాణ-బాల్కొండ

తప్పిదాలు లేకుండా ఓటరు జాబితా రూపొందించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన పర్యటించారు. తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఆయన సందర్శించారు. బిఎల్ఓలు చేపడుతున్న ఇంటింటి సర్వే వివరాలను, ఓటర్ జాబితా సవరణలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బాల్కొండ మండల పరిధిలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణలను, ఇంటింటి సర్వేను పరిశీలించామన్నారు. ప్రతి శుక్రవారం చేపడుతున్న ఫ్రైడే డ్రైడే లో భాగంగా సీజనల్ వ్యాధులు చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలనీల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే తొలగించాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ ఉపయోగించాలని తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపెట్టాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఎంపీఓ గంగ మోహన్, ఆర్ ఐ భరత్, మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు, కారోబార్లు పాల్గొన్నారు.


బాల్కొండ : మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

ముప్కాల్: ముప్కాల్ మండల కేంద్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితాకు సంబంధించిన ఇంటింటి సర్వే పనులను శుక్రవారం రోజు జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే పనుల్లో అలసత్వం వహించకుండా జాగ్రత్తగా సర్వే పనులు పూర్తి చేయాలని పంచాయతీ, రెవెన్యూ అధికారులకు సూచించారు. పోరాబాట్లకు తావివ్వకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో జరుగుతున్న పారిశుధ్య పనులను సైతం పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ పి.శ్రీకాంత్, ఎంపీడీవో మహ్మద్ ముజఫరొద్దీన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు..

మానసికంగా, శారీరకంగా ధృడంగా తయారుకావాలి

- జిల్లా మహిళా సంక్షేమ అధికారి రసూల్ బీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న నర్రా రామారావు

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా పాలటెక్నిక్ కాలేజ్‌లో మహిళలపై అత్యాచారాలు, భారత రాజ్యాంగంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దీనికి వక్తలుగా విచ్చేసిన రసూల్ బీ, నర్రా రామారావు ప్రసంగించారు. చిన్న పెద్ద తేడా లేకుండా స్త్రీలపై వివక్షత, అత్యాచారలు పెరిగి పోయాయని అన్నారు. వీటినుండి రక్షించుకోవాలంటే మానసికంగా, శారీరకంగా ధృడంగా తయారుకావాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారి రసూల్ బీ అన్నారు. మహిళా చట్టాలు, ఫ్రీ టోల్ నెంబర్స్‌పట్ల అవగాహనా ఉండాలని, వాటి గురించి వివరించారు. జేవివి రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామరావు మాట్లాడుతూ...కుల, మత రహిత సమాజంకోసం రాజ్యాంగ ప్రాతిపదికన ప్రతీది ప్రశ్నిస్తూ మన న్యాయన్ని, ధర్మాన్ని కాపాడుకునే విధంగా విద్యార్థులు తయారుకావాలన్నారు. దీనికి ముందు రాజ్యాంగంపై ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. జేవీవీ జిల్లా అధ్యక్షులు కోయడి నర్సింలు మాట్లాడుతూ.. శాస్త్రీయ ఆలోచన పెంచుకొని ప్రతీది తెలుసుకొని అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ నరేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకట మల్లయ్య, అనురాధ ఫార్మసీ హెడ్, వీరయ్య శ్రీనివాస్, శ్రీరాంగౌడ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

కుటుంబ నిర్ధారణ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

- ఏడిఏ ఆర్. శ్రీనివాస్‌రాజ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబ నిర్ధారణ సర్వేను రుణమాఫీ కానీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని భీంగల్ ఏడిఏ ఆర్. శ్రీనివాస్ రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్లూర్ రైతు వేదిక భవనంలో నిర్వహించిన రైతు కుటుంబ సభ్యుల సర్వే కార్యక్రమాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాప్ లో రుణమాఫీ రాని రైతు కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరుస్తున్నామన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించిన అనంతరం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వస్తుందన్నారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. కాగా ఆధార్ కార్డులో ఉన్న విధంగా పేరు ఇతరత్రా వివరాలు బ్యాంక్ పాస్ పుస్తకంలో కూడా ఉండేలాగా సరి చేసుకోవాలన్నారు. ఇందుకు బ్యాంకులకు లాగిన్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 7వ తేదీలోగా రైతులు తమ ఆధార్ కార్డులో ఉన్న విధంగానే బ్యాంకు పాస్ బుక్ లో కూడా పేరును సరి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో 130 మంది రైతులకు రుణమాఫీ రాలేదని శుక్రవారం 50 మంది రైతు కుటుంబ సభ్యుల వివరాలను ఆన్ లైన్లో పొందుపరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: రైతు భరోసా యాప్ ద్వారా రైతుల కుటుంబాలకు (రేషన్ కార్డు లేని) రైతులకు ముప్కాల్ రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి సాయికృష్ణ ఆధ్వర్యంలో కుటుంబ నిర్ధారణకు సంబంధించిన దరఖాస్తులను శురకవారం స్వీకరించారు. ముప్కాల్, వేంపల్లి, నల్లూర్, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించి రేషన్ కార్డ్ లేని రైతులకు రైతు భరోసా యాప్ ద్వారా పూర్తి వివరాలు సేకరించి కుటుంబ నిర్ధారణను చేశారు. కార్యక్రమంలో మండల ఏఈవోలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు..

రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయవద్దు

- ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ఖలీల్ ఖలీల్‌వాడి ప్రాంతంలో రోడ్డు మీద వాహనాలు పార్కింగ్ చేయవద్దని హాస్పిటల్ సిబ్బందికి అక్కడ ఉన్న దుకాణ సముదాయం వారికి నిజామాబాద్ ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వెహికల్స్‌ని శుక్రవారం క్రేన్ ద్వారా పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటనారాయణ మాట్లాడుతూ.. రోడ్డు మీద వాహనాలు నిలబడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, అక్కడ హాస్పిటల్స్, దుకాణదారులు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్ ఏర్పరచుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ నగరంలో ఎక్కడైనా వాహనదారులు వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేసి వెళ్తే పోలీస్ స్టేషన్ తరలించడమే కాకుండా జరిమానాలను సైతం విధిస్తామని ప్రజలకు హెచ్చరించారు. పార్కింగ్ ఉన్నచోట వాహనాలను పార్కింగ్ చేస్తే ట్రాఫిక్‌కు ఇబ్బంది కలవకుండా ఉంటుందని దీనిని ప్రజలు గ్రహించాలన్నారు. వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయడం ద్వారా నగరంలో ప్రయాణించే వాహనదారులు సైతం ట్రాఫిక్ లో ఇరుక్కునే పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. కావున ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తూ ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఆల్ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

- ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఐఎఫ్టియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి జిల్లా సహాయ కార్యదర్శి దుడ్డు గంగాధర్ కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు 8 వ ఆల్ ఇండియ మహాసభల కలపత్రాలను శుక్రవారం నగరంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వాలు ఏర్పడిన శ్రమజీవులకు కలిగే ప్రయోజనం శూన్యం అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్టర్ గా అవుట్సోర్సింగ్ పని చేస్తున్న కార్మికులకు పర్మిట్ చేయాలని మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు రూ.18వేలు నుంచి 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు నెలకు ప్రభుత్వం 12వేలరూపాయలు ఇవ్వాలని, వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో మహారాష్ట్రంలోని పూణేలో జరుగు ఐఎఫ్టియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలు, కార్మికులను కోరారు. కార్యక్రమంలో భీమ్ సింగ్ నవీన్ రామకృష్ణ కృష్ణంరాజు సంపత్ ప్రశాంత్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య తెలిపిన గంటలోనే గ్రామ సందర్శన

- పరిష్కారానికి ఎంపీఓ కిరణ్ కుమార్ చర్యలు

నవతెలంగాణ- మోపాల్


పరిసరాలను శుభ్రం చేయిస్తున్న ఎంపీఓ

మండలంలోని తానాకుర్ది గ్రామంలో చాలా రోజుల నుండి స్మశాన వాటిక దగ్గర విద్యుత్ సదుపాయం సరిగా లేదు. నీటి కుళాయిలను కొందరు ఆకతాయిలు ధ్వంసం చేశారు. ఈ సమస్యను ఎంపీ ఓ కిరణ్ కుమార్ కు గ్రామస్తులు తెలుపగా గంటలోపల గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని స్మశాన వాటికను సందర్శించి అక్కడ నీటి వసతి కల్పించుటకు ప్రత్యేక షవర్ల ఏర్పాటుకు పంచాయతీ కార్యదర్శితో చర్చించారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కారం చేసే విధంగా తోడ్పాటు అందించినందుకు గ్రామస్తులందరూ ఎంపీ ఓ కిరణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఒక ప్రభుత్వ అధికారి ఇంత తొందరగా స్పందించటం అనేది ఈ రోజుల్లో చాలా అరుదు అని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, కారోబారి రాజు తదితరులు పాల్గొన్నారు,

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రానికి చెందిన 17 మందికి సుమారు 3లక్షల 40వేలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు నిజామాబాద్ రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్ పల్లి నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, మండల మాజీ వైస్ ఎంపిపి జితేందర్ నాయకు పాల్గొన్నారు.

హాస్టళ్లను పరిశీలించిన ధర్మసమాజ్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలో జిరాయత్ నగర్ లో బీసీ వెల్ఫేర్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్లో ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యటించారు. ఇక్కడ ఉన్న సమస్యల గురించి విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకుని వారికి బసౌకర్యం కొరకు డిపో డిఎంతో మాట్లాడారు. విద్యార్థుల మధ్యాహ్న పరిశీలించారు. జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్ కుమార్ మురళి ఆత్మగౌరవ్ , మహిపాల్ పాల్గొన్నారు.

గోశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్


గోశాల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గోశాల ప్రాంతాన్ని శుక్రవారం నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్, మున్సిపల్ సిబ్బంది అధికారులతో సందర్శించారు. నాగారం గుట్ట మీద నుండి వచ్చే వర్షపునీరు మార్గమధ్యలో గోశాల మీదుగా ప్రవహిస్తుంది. అక్కడక్కడ వర్షపు నీరు నిలుస్తుంది. వర్షం మీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో, సరియైన డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళిక తయారు చేసి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కమిషనర్ మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సోలోమాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభుదాస్, సమీప మల్లారం తండ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

జంబిచెట్టు గద్దె నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జంబి చెట్టు గద్దె నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జితేందర్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో హిందువులకు ఒక గొప్ప పండగ దసరా అని, ఈ పండగను అన్ని గ్రామాల్లో సాంప్రదాయ ప్రకారంగా నిర్వహిస్తారని, జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి ఆ చెట్టు ఆకును తీసుకొని బంగారంతో పోల్చే అ చెట్టుకు ఒక గద్దె నిర్మించాలనే ఆలోచనతో గ్రామ అభివృద్ధి కమిటీ ముందుకు వచ్చి నిర్మాణ కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇట్టేడి బాల్ రేడ్డి, జోగు జనార్ధన్, పాశం శ్రీనివాస్, సంఘం సాయిలు, ఖాజాపురం పోశెట్టి, తలారి శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని దేవన్ పల్లి, మెండోరా, బడా భీంగల్ గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ప్రాథమిక పాఠశాల, ప్రైమరీ స్కూల్ తనిఖీ చేసిన అనంతరం పారిశుధ్య పనులు, ప్లాంటేషన్ పనులను , నర్సరీని సందర్శించి పరిశీలించారు. మొక్కల వివరాలు తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి గ్రామంలో పారిశుధ్యం, వనమహోత్సవం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపైన సంబంధిత పంచాయతీ కార్యదర్శి తో సమీక్షించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో జీ నర్సయ్య సంబంధిత పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 9 మంది అరెస్ట్, 1,15,790 నగదు స్వాధీనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఆరవ టౌన్ పరిధిలోని ఎన్ఆర్ఎ కాలనీలో ఓ ఇంటిలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. ఈ దాడిలో ఇమ్రాన్, ఇబ్రహీం ఖాన్, షేక్ సమద్, మిర్జ అహ్మద్, మోయిన్ సయ్యద్ ఫసీ, సయ్యద్ అప్రోజుద్దిన్, సయ్యద్ జఫార్, యండి సాదిక్, సయ్యద్ జాపారుద్దిన్‌ను పట్టుకున్నారు. ఇందులో కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు ఉన్నారు. వారినుంచి రూ. 1,15,790, నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పేకాటలో పట్టుబడిన తొమ్మిది మందిపై ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పేకాట స్థావరాలపై కమిషనర్ అదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీస్ లేదా స్థానిక పోలీసుల దాడి చేయడం రివాజు కాని గురువారం రాత్రి సిసిఎస్ పోలీస్‌లతో పాటు స్పెషల్ పార్టీలతో దాడి చేయడం కలకలం రేపింది.

రోడ్ల పక్కన చెత్త వేయకుండా చర్యలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రోజురోజుకు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో రోడ్ల పక్కన చెత్త వేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని జోన్ -1 పరిధిలో గల సుభాష్ నగర్, హమాల్వాడి, గౌతమ్ నగర్ కాలనీల్లో రోడ్లపై ఎక్కువగా చెత్త వేసే ప్రాంతాలను మూసివేశారు. ఆయా కాలనీల్లోని ఎనిమిది ప్రాంతాల్లో రోడ్ల పక్కన చెత్త తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అక్కడ మళ్ళీ చెత్త వేయకుండా కంచెను ఏర్పాటు చేశారు. ఇంటింటికి వచ్చే వాహనాల్లోనే చెత్త వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో డైట్ సప్లై చేసిన గంగాధర్‌పై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు శ్రీనివాస్ వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జీజీహెచ్ లో డైట్ సప్లై చేసిన గంగాధర్ పై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వై.శ్రీనివాస్ కలెక్టర్‌ని కోరారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2009 సంవత్సరం నుండి తానే సంస్థను నడిపిస్తున్నానని, నా ఉద్యోగిలో ఒకరైన జీ.గంగాధర్ నా పేరుతో కొత్త సంస్థను తెరిచారని, శ్రీనివాస్ భాగస్వామ్య సంస్థగా కొత్త పాన్ కార్డ్, జీఎస్టీ, ఇతర ఆధారాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, తెలిపారు. దీన్ని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

యువకుడిపై కర్రలతో దాడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఓ యువకుడిపై కొందరు వ్యక్తులు కర్రలతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడిన ఘటన నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ చౌరస్తా వద్ద మధు అనే వ్యక్తి పై పవన్, గఫర్, మరికొందరు యువకులు దుర్భాశలాడుతూ కర్రలతో దాడులకు తెగబడ్డారు. దీంతో ఆ యువకునికి కన్నుకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన మధు హుటాహుటిన నగరం లోని మూడవ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించి ఫిర్యాదు చేశారు. మధు హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శనివారం | ఆగస్టు 31, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ



నర్సింలు కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని భాగిర్థిపల్లి గ్రామంలో ఇటీవలి కాలంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు కుటుంబాన్ని కాంగ్రెస్ మండల నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నర్సింలు కుటుం బానికి ధైర్యం చెప్పారు. పరామర్శలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

బదిలీపై వెళ్తున్న ఏఎన్ఎంకు గ్రామస్తుల సన్మానం



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని ఊటపల్లి గ్రామంలోని సబ్ సెంటర్‌లో గత 12 సంవత్సరాలుగా ఏఎన్ఎంగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఏఎన్ఎం గంగామణిని గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణ గుప్తా మాట్లాడుతూ.. గ్రామస్థులకు గత 12 సంవత్సరాలుగా వైద్య సేవలందించిన గంగామణి సేవలను మరువలేమని అన్నారు. మాజీ ఏఎంసి డైరెక్టర్ వినోద్ నాయక్, పోతిరెడ్డి, ప్రభాకర్, అశోక్, తాహెర్, ఉబేద్, గంగాధర్, సుమన్, రవి, హైమద్, గంగాధర్ పాల్గొన్నారు.

కుక్కలతో భయంభయం

• బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న ప్రజలు



గుంపుగా సంచరిస్తున్న కుక్కలు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కుక్కలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కుక్కలు మందలుగా సంచరించడంతో గ్రామస్తులు భయం గుప్పెట్లో ఉంటున్నారు. శుక్రవారం ఉదయం రథంగల్లి ప్రాంతంలో తడగూర్ రోడ్డుపై కుక్కల మంద ఒకే సారి రావడంతో ఆ మందను చూసిన ఓ వ్యక్తితో పాటు మహిళ భయాబ్రాంతులకు గురయ్యారు. ఇలా మందలుగా కుక్కలు సంచరించడంతో ప్రజలు ఏదైనా పనికోసం బయటకు రావాలంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది. పంచాయతీ సిబ్బంది స్పందించి వీటి నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

• ఐక్య బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సదానందం

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీడీ కార్మికులకు రూ.4వేల జీవనభృతి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క కార్మికునికి కూడా జీవనభృతి కల్పించిన దాఖలాలు లేవని ఐక్య బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీడీ కార్మికులకు ఇప్పటివరకు ఉన్న జీవనభృతిని ఆపి కార్మికులకు నానా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీప్రకారం వెంటనే కార్మికులకు రూ.4000 జీవనభృతిని అమలు చేయాలని, సంబంధంలేని అంశాలు పెట్టి కార్మికుల జీవితాలతో చెలగాటమాడితే రాబోయే రోజుల్లో ఐక్య బీడీ వర్కర్స్ యూనియన్ (ఏఐసిటియు) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బీడీ కార్మికులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గోపాల్‌పేట్‌లో డ్రైడే నిర్వహణ



పరిసరాలను పరిశీలిస్తున్న పలువురు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని గోపాల్‌పేట్ గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో నీటిని నిల్వ ఉంచకూడదని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట గోపాల్‌పేట్ పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య ఉన్నారు.

16వ వార్డు ప్రజల కోసం నీటి వసతి

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడడమే తన కర్తవ్యమని కామారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని 16వ వార్డులోని ప్రజలకు నీటి ఇబ్బంది ఉందని తెలియడంతో నూతన బోర్‌ను మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ దగ్గరుండి వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలోని 16వ వార్డులో నీటి సమస్య ఉందని కౌన్సిలర్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి బోరు వేయించినట్టు తెలిపారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చాట్ల వంశీకృష్ణ, పంపరి లతా శ్రీనివాస్, పిడుగు మమతా సాయిబాబా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు బాక్స్‌లోని సమస్యలు పరిష్కరించాలి



సమస్యలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భిక్కనూర్

బిజెపి మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో భిక్కనూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఫిర్యాదు బాక్స్‌లోని సమస్యల పత్రాలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల వారిగా సమస్య పత్రాలను ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలలో అందజేశారు. పెన్షన్ సంబంధించి 45, భూ సమస్యలకు సంబంధించి 39, రేషన్‌కార్డు సంబంధించి 4 సంబంధిత కార్యాలయాలలో అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శులు ఏలేటి గణేష్ రెడ్డి, అత్తిల్లి తిరుమలేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్‌రెడ్డి, పిట్ల రాజయ్య శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి గౌడ్, మోర్చల అధ్యక్షులు మాలె లక్ష్మి, కడారి రాకేష్, బత్తుల ఆనంద్, చినోళ్ళ శంకర్, గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

• నలుగురికి తీవ్ర గాయాలు



మృతి చెందిన మహిళ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఆటో, బొలెరో ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా.. నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన నసురుల్లాబాద్ మండల పరిధిలోని నిజాంసాగర్ ప్రధాన కాలువ మూలమలుపు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. నసురుల్లాబాద్ ఏఎస్ఐ పటేల్ వెంకట్ రావు తెలిపిన వివరాల మేరకు.. నాందేడ్ జిల్లా విష్ణుపూరికి చెందిన వారు బాన్సువాడకు ఓ శుభాకార్యక్రమంలో పాల్గొనేందుకు ఆటోలో వెళ్తున్నారు. పిట్లం నుంచి మేకల లోడ్‌తో బోధన్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఫాంచాలి ఉషా (35) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా.. ఆటోలో ఉన్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాందేడ్‌కు చెందిన కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 8300 కోట్ల రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉండటం వలన విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ బిల్లులను విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంక్షేమ హాస్టల్‌లో చదివే విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలని, అలాగే ప్రభుత్వ హాస్టల్లో సమయపాలన పాటించని వార్డెన్‌లపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశం అనంతరం నూతన బోధన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐఎఫ్ బోధన్ డివిజన్ ఇంచార్జ్ అంజలి, కార్తీక్, శివాజీ, తరుణ్, అర్చన, సాయి, సుప్రియా, రజని, జివన్, అనిల్, దీపిక, స్రవంతి, నసీం, మిస్బానూరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



అవగాహన సదస్సులో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డాక్టర్ కాకర్ల సుబ్బారావు సెంటర్ ఫర్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి, మర్కల్‌లో 'మహిళా ఆరోగ్యం-వ్యక్తిగత పరిశుభ్రత, మానసికొల్లాసం అనే అంశంపై వర్క్‌షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ సభాధ్యక్షులు డాక్టర్ సి.శోభారాణి మాట్లాడుతూ.. మహిళా ఆరోగ్యంపైనే కుటుబం ఆధారపడి ఉన్నదని మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. డాక్టర్ల సుబ్బారావు సెంటర్ ఫర్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్ డి యూనిసెఫ్ అనీమియా, ముక్త్ భారత్ తెలంగాణ ప్రాంత ప్రాజెక్టు లీడర్ డాక్టర్ సుబోధ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత స్త్రీలు అధికంగా రక్తహీనతతో బాధపడుతున్నారని వైద్యుల సూచనలు సమతుల ఆహారంతో దీనిని ఎదుర్కొనవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పిజిడిహెచ్ఎం విద్యార్థులు వివిధ ఆరోగ్య అంశాలపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ రేష్మ, డాక్టర్ ప్రియదర్శిని, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డి.శ్రావణి, ఆర్.ఉదయని, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో విద్యార్థి కంటిచూపునకు దూరం

• బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
• బివిఎం రాష్ట్ర కార్యదర్శి విట్టల్



మాట్లాడుతున్న బివిఎం రాష్ట్ర కార్యదర్శి విట్టల్

నవతెలంగాణ-కామారెడ్డి

తాడ్వాయి మండలంలోని నందివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి ఓ విద్యార్థి కంటి చూపుకు దూరమయ్యాడని, ఆ ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని బివిఎం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ అన్నారు. శుక్రవారం భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నందివాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న శరత్ అనే విద్యార్థికి గత వారం కృష్ణాష్టమి సందర్భంగా మరో విద్యార్థి ఉట్టి కొట్టబోతుండగా ఆ కట్టే వచ్చి శరత్ అనే విద్యార్థి కంటికి గుచ్చుకుందని, దీంతో అతని కంటి చూపు పోవడంతో అతని తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారని, కృష్ణాష్టమి జయంతి సందర్భంగా పాఠశాలలో ఉత్సవాలు నిర్వహిస్తున్న సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వనందున ఈ ఘటన జరిగిందని అలాంటి ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

అటవీ భూములను రక్షించండి

• గౌరారం గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం



మాట్లాడుతున్న పోలీసులు

నవతెలంగాణ-గాంధారి

అటవీ భూములను రక్షించాలని మండలంలోని గౌరరం గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ గ్రామానికి సంబంధించిన అటవీ భూమి ఎక్కడి వరకు ఉందో అటవీశాఖ వారు హద్దులు చూపించాలని, తాము గ్రామ శివారులోని అడవులను పరిరక్షించుకుంటామని సంబంధిత జిల్లా అటవీ శాఖ అధికారికి, కలెక్టర్‌కు దరఖాస్తులు పంపారు. అలాగే తమ గ్రామ శివారులో వేరే గ్రామాల వారు అటవీ భూముల్లో పంటలు సాగు చేస్తున్నారని వానాకాలంలో పంటలు సాగు చేస్తున్న పంటలను ధ్వంసం చేయాలని అలా చేస్తే మరోసారి మా అటవీ భూముల్లో పంటలు సాగు చేయాలని గ్రామస్తులు ముక్తకంఠంతో మండల అటవీ శాఖ అధికారులకు విన్నవించారు. త్వరగా తమ గ్రామ అటవీ శివారు హద్దులు చూపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు బంజారా శంకర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంజయ్య, మాజీ సర్పంచ్ అంజయ్య, గ్రామపెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

• ఫిజియోథెరఫిస్ట్ సారిక



వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పిట్లం

ఫిజియోథెరపీ పరీక్షలను వికలాంగ విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని - ఫిజియోథెరఫిస్ట్ సారిక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ఉచితంగా ఫిజి యోథెరఫీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవిత సెంటర్‌లో విద్యనభ్యసిస్తున్న 8 మంది వికలాంగ విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో పరీక్షలు నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్, ప్రత్యేక ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్, అంబయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ బాధితుడికి సకాలంలో ప్లేట్‌లెట్స్ అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చంద్రహాస్ (19) డెంగ్యూ వ్యాధితో తెల్ల రక్త కణాల సంఖ్య తగ్గిపోవడంతో పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందడం, వీరికి డాక్టర్ల సూచనలు మేరకు అత్యవసరంగా బి పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరమని తెలియజేయడంతో పట్టణానికి చెందిన భాను మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో తెల్ల రక్త కణాలను అందజేసినట్టు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



పరిసరాలను పరిశీలిస్తున్న ఆరోగ్య విస్తీర్ణ అధికారి

నవతెలంగాణ-భిక్కనూర్

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ గ్రామస్తులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రామేశ్వర్‌పల్లి గ్రామంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి ఫీవర్ సర్వేలో భాగంగా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. సీజనల్ వ్యాధుల కాలంలో జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని గోపాల్‌పేట్ గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య భరత్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటస్వామి 70 మందికి పరిశీలించి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేదిక్ మందులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఎల్పిఓ సురేందర్, ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ సంఘం డివిజన్, మండలాధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డిలో జరగబోయే అంబేద్కర్ సంఘం డివిజన్, మండల, పట్టణ కమిటీల పదవి బాధ్యులను ఎన్నుకోనున్నట్టు అంబేద్కర్ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో డివిజన్ ఎన్నిక కోసం అంబేద్కర్ వాదులతో సమావేశం నిర్వహించారు. లింగంపేట్ మండలం నుంచి ఎక్కువ మొత్తంలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ ఇంచార్జి బిట్ల సురేందర్, అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అట్కారి బబ్లూ, ఎల్లారెడ్డి కన్వీనర్స్ మార్లు సాయిబాబు, కుసులకంటి సాయిలు, సంజీవులు, లింగంపేట్ మండల అధ్యక్షుడు నిరడి సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు భూపతి, ప్రధాన కార్యదర్శి వివేకానంద, గౌరవ అధ్యక్షులు ముదాం సాయిలు, నెల్లూరి గంగారం, లింగంపల్లి మాజీ సర్పంచ్ బండి రాజయ్య, మన్నే బాలయ్య, మాసాని సాయిలు, పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ పెన్షనర్స్ ఫెడరేషన్ (టిపిపిఎఫ్) కామారెడ్డి జిల్లా శాఖ కన్వీనర్ పి.సంగమేశ్వర్, కోకన్వీనర్ పి.అంజయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు నాలుగు డీఏలు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, ధరల సూచిక ఆధారంగా ఇవ్వాల్సిన డీఏలు ఇవ్వకపోవడం అన్యాయమని, దీనిమూలంగా రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పిఆర్సి కమిటీని వెంటనే రిపోర్టు విడుదల చేసేలా 30 శాతంతో ఫిట్‌మెంట్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెన్షనర్ల కొరకు వెల్‌నెస్ సెంటర్‌ను అన్ని వసతులతో ఏర్పాటు చేయాలని, పెన్షనర్లకు కమ్యూటేషన్ విలువ తిరిగి చెల్లించే కాలాన్ని 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు కుదించాలని వివరించారు. రూ.398 నిర్ణీత వేతనంతో పనిచేసి రిటైరైన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుచేసి పెన్షన్ బెనిఫిట్ కొరకు అనుమతించాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

థల్ సైనిక్ క్యాంప్‌కు ఎంపికైన సాత్విక

నవతెలంగాణ-నిజామాబాద్

జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో బీఎస్సి.బీజెడ్సీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సుధనవేణి సాత్విక ఢిల్లీ థల్ సైనిక్ క్యాంప్ కు ఎంపికైనట్లు కాలేజీ ప్రిన్సిపాల్ భారతీ రెడ్డి తెలిపారు. వివిధ క్యాంప్‌లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎన్‌సీసీ క్యాడెట్లను ఢిల్లీ థల్ సైనిక్ క్యాంప్‌కు ఎంపిక చేస్తారని ఆమె అన్నారు. రిపబ్లిక్ డే పరేడ్ లాంటి జాతీయ స్థాయి అతిపెద్ద ఆర్మీ విభాగపు క్యాంపు ఇదని, మా కళాశాలలో ఇచ్చే కఠినమైన శిక్షణ వల్లే ఈ అవకాశం ఆమెకు లభించిందని అన్నారు. కాగా సాత్విక జిల్లాకు మారుమూల గ్రామమైన ఏర్గట్ల నుండి వచ్చి ఈ ఘనత సాధించడం విశేషం. ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలతో ముంచెత్తారు.



ఎంపికైన సాత్విక

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
12
శనివారం | ఆగస్టు 31, 2024 | www.navatelangana.com

డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి :పీడీఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాల బాలికల వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించేందుకు భూమిని చూపెట్టారన్నారు. కానీ ఆ భూమి ఎక్కడుందో నేడు దాని ఆచుకే లేదన్నారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి డిచ్ పల్లి, మోపాల్, కంజర, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కళాశాల, వసతి గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి రాజేష్, నాయకులు రాజు పాల్గొన్నారు.

వేతనాలు ఇప్పించండి

- మళ్లీ సమ్మెలోకి మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎవరెస్ట్ ఇన్ఫ్రా ఏజెన్సీ నుండి రావాల్సిన వేతనాలపై జోక్యం చేసుకుని ప్రతి నేలా అందజేసే విధంగా చూడాలని కోరుతూ ఇందల్ వాయి మండల కేంద్రంలోని మిషన్ భగీరథ పంపు ఆపరేటర్స్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ నిర్వాహకులు ఆరు నెలల నుంచి వేతనాలను చెల్లించడం లేదన్నారు. ఇంతకు ముందు ఎఈఈ, ఈ ఈ, డి ఈఈ డిపార్ట్మెంట్ వాళ్ళకు విన్నవించిన పట్టించుకోవడంలేదన్నారు. రెండు నెలల నుంచి చాలా సార్లు ఎవరెస్ట్ ఇన్ఫ్ర నిర్వాహకులు బకాయి వేతనాల కోసం పలుమార్లు తేదీలు ఇచ్చి వేతనలను అందజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సారి రాతపూర్వకంగా హామీ ఇచ్చారన్నారు. ఏజెన్సీ వాళ్ళను జీతాల గురించి అడిగితే ఇష్టం ఉంటే ఉద్యోగం చేయండి. లేకపోతే మానేయండి అని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారనీ, ఆరేళ్లుగా మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నామని తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు.ఈ నెల 29న సమ్మె మొదలు పెట్టామని, ఆరు నెలల బకాయి వేతనాలు ఖాతాలో జమ అయిన తర్వాత విధులకు మేము హాజరవుతామని అన్నారు. జీతాలు అడిగితే ఏజెన్సీవారు బెదిరిపులకు పాల్పడుతున్నారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా మిషన్ భగీరథ పంప్ ఆపరేటెర్స్ కి ఏదైనా జరిగితే దానికి ఎవరెస్ట్ ఇన్ఫ్రా ఏజెన్సీ బాధ్యత వహించాలని అన్నారు. కలెక్టర్ యందు దలచి న్యాయం చేస్తారని కోరుకుంటున్నామని వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు.

ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో

కొడిగంటి శ్రీధర్‌కు డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థి కోడిగంటి శ్రీధర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో " లిలైగాండ్ ఫెసిలిటేటెడ్ అడ్సర్పషన్ ఆఫ్ హెవీ మెటల్స్ ఫ్రమ్ ఫ్రం ఆక్వాస్ మీడియం బై సెలెక్టెడ్ మైక్రోటు నానో స్ట్రక్చర్ అడ్సర్బంట్‌లి అనే అంశంపై పరిశోధన జరిపారు. శుక్రవారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినల్ ప్రొఫెసర్ ఎస్.చంద్రశేఖర్ భారత రక్షణ, పరిశోధన సంస్థ నాగపూర్ హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథంపై విస్తృతమైన, విశాలమైన ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఎక్సటర్నల్ ఎగ్జామినర్ అడిగిన అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో ఎక్సటర్నల్ ఎగ్జామినర్ పరిశోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ పరిశోధనలో కలుషితమైన నీటినుండి ప్రమాదకరమైన బార లోహాలను తొలగించుటకు ముల్తాన్ మట్టిని ఆదిశోషకంగా వినియోగించి తక్కువ ఖర్చుతో ప్రమాదకరమైన భారలోహాలను తొలగించే నీటి శుద్ధీకరణను తన పరిశోధన ద్వారా నిరూపణ చేశారు. శ్రీధర్ అందించిన జవాబులకు బహిరంగ మౌఖిక పరీక్షకు హాజరైన ప్రొఫెసర్ ఎస్.చంద్రశేఖర్ సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్డీ డిగ్రీ ప్రధానానికి ఆమోదం తెలిపారు. ఈ పరిశోధనకోసం జరిగిన ప్రయోగంలో రుజువైన ఫలితాలతో రాసిన మూడు వ్యాసాలు ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ ప్రమాణాలున్న అత్యధిక ఇంపాక్ట్ ఫ్యాక్టర్ కలిగిన జర్నల్స్ ప్రచురించడం ఈ పరిశోధనకు మరింత గుర్తింపు వస్తుందని ఎక్సటర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ ఎస్ చంద్రశేఖర్ పరిశోధకుడిని అభినందించాడు. ఈ బహిరంగ మౌఖిక పరీక్షకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్, సైన్స్ డీన్ సిహెచ్ ఆరతి, కంట్రోలర్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, డాక్టర్ బోయపాటి శిరీష, పర్యవేక్షకులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ ప్రసన్న శీల , కాంటాక్ట్ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు క్రాప్ లోన్ల చెక్కుల పంపిణీ



క్రాప్‌లోన్ చెక్కు అందజేస్తున్న సొసైటీ అధ్యక్షులు

నవతెలంగాణ - భీంగల్ రూరల్

మండలంలోని ముచ్కూర్ గ్రామంలోని రైతు సొసైటీ పరిధిలోని 27 మంది రైతులకు కొత్త క్రాప్ లోన్లు శుక్రవారం అందజేశారు. సమావేశంలో సొసైటీ అధ్యక్షులు బంగ్లా దేవేందర్ మాట్లాడుతూ రుణమాఫీ వచ్చిన రైతులకు, ఎవరైనా కొత్తగా లోన్ తీసుకోవాలనుకున్న రైతులకు క్రాప్ లోన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అవసరం ఉందని ప్రైవేట్ కంపెనీల్లో లోన్లు తీసుకుంటే వడ్డీ అధికంగా వసూలు చేస్తారని అందులో రైతుకు వచ్చే లాభం ఏముందదని, ప్రైవేట్ రంగానికి చెందిన లోన్లు తీసుకోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశంలో ఉపాధ్యక్షులు బురెడ్డి గంగారెడ్డి మరియు డైరెక్టర్లు బురెడ్డి రాజన్న, ఇదపు శ్రీనివాస్ ,తెడ్డు లావణ్య అశోక్, గాండ్ల బాలయ్య, ఒడ్యల లక్ష్మణ్ కైరి లక్ష్మీ దశ గౌడ్, బంగ్లా లక్ష్మీ, నర్సగౌడ్, రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిరాజ్ గకళాశాలలో జాబ్ మేళా

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ఆర్ట్స్, కామర్స్, బయో సైన్స్ విద్యార్థులకు సాఫ్ట్ వేర్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఆలోచనతో స్థానిక గిరిరాజ్ గవర్నమెంట్ కళాశాల ఆడిటోరియంలో టీఎస్ కేసి, హెచ్.సి.ఎల్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నేడు జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్య అంతిమ లక్ష్యం విద్యార్థులకు సరైన ఉద్యోగ అవకాశాలు చూపటమే అని పేర్కొన్నారు. ఈ క్రమంలో గిరిరాజ్ కళాశాల ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. సాధారణ విద్యతో పాటు వివిధ జీవన నైపుణ్యాల శిక్షణ ఉపాధి కల్పనలో విద్యార్థులకు టీఎస్ కేసి ఏ విధంగా తోడ్పడుతుందో కళాశాల టీఎస్ కేసి సమన్వయకర్త డాక్టర్ పి.రామకృష్ణ వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ కేవలం ఇంటర్మీడియట్ విద్యార్హతతో హెచ్.సి.ఎల్ లాంటి బహుళజాతి కంపెనీలో ఉపాధి కల్పిస్తున్న గిరిరాజ్ కళాశాల టీఎస్ కేసి, టెక్ బీ ప్రతినిధులను అభినందించారు. ఈనాటి జాబ్ మేళా లో విద్యార్థులు ఎం శరణ్య, వై శివరాజ్, బి రుషిత, జి అంజలి మరియు నిన్వేష్ లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫీక్, టెక్ బీ ప్రతినిధి రాజేష్, టిఎస్‌కేసి మెంటార్ శ్రీకాంత్, లెక్చరర్లు రాజేష్, రామస్వామి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సుస్థిరాభివృద్ధికి- పునరుత్పాదకత

ఇంధన వనరులను కాపాడాలి

- డాక్టర్ ఎస్ చంద్రశేఖర్ సీనియర్ సైంటిస్ట్ డీఆర్డిఓ నాగపూర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో డాక్టర్ సత్యనారాయణ రెడ్డి మావురపు అధ్యక్షతన 2024 జాతీయ సైన్స్ డే ను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా భారత రక్షణ శాఖ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ - నాగపూర్ (డి అర్ డి ఓ)సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ చంద్రశేఖర్ సుస్థిరాభివృద్ధి -పునరుత్పాదక వనరుల పాత్ర అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. ప్రధాన పునరుత్పాదకత వనరులైన సౌరశక్తి, పవనశక్తి, జలశక్తులను కాపాడుకోవాలని పేర్కొన్నారు. లేదంటే ప్రకృతికి హానిజేసే మానవ ఉద్గారాలైన క్లోరోఫ్లోరో కార్బన్సు వలన ఓజోన్ పొర దెబ్బతినడం వల్ల అతినీలలోహిత కాంతి కిరణాలు భూమికి చేరి మానవ శరీరంపై క్యాన్సర్‌కు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. సెల్యూలోజ్, సహజ రసాయనాలు, హరిత రసాయనాలను పునరుత్పాదకత శక్తి వనరులను వినియోగించుకొని మానవ సుస్థిరాభి అభివృద్ధి పాల్పడాలని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి మాట్లాడుతూ మానవ మనుగడకు శాస్త్ర సాంకేతిక రంగంలో జరిగే నూతన వినూతన ప్రయోగాలే దోహదం చేస్తాయని పేర్కొన్నారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ అరతి, టీజీ కాస్ట్ నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ వాసం చంద్రశేఖర్, బయోటెక్నాలజీ హెడ్ డిపార్ట్మెంట్ డాక్టర్ ప్రసన్న శీలా, డైరెక్టర్ పబ్లిక్ రిలేషన్ ఆఫీస్ డాక్టర్ ఏ.పున్నయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శరత్, నాగేంద్రబాబు, డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, అపర్ణ, నర్సయ్య, రమ్య పరిశోధక, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.



సైన్స్‌డేలో పాల్గొన్న ప్రొఫెసర్లు, విద్యార్థులు

సెప్టెంబర్ 4, 11, 18 న సదరం క్యాంపులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దివ్యాంగుల వైకల్య నిర్ధారణకు సెప్టెంబర్ లో 04, 11, 18 న ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నిజామాబాద్‌లో సదరం క్యాంపులను నిర్వహించనున్నట్లు డి ఆర్ డి ఏ అధికారి సాయిగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం స్లాట్ లను అగస్టు 31 రోజున ఉదయం 11.30 గంటల నుండి మీసేవలో బుక్ చేసుకొని, రెన్యూవల్ స్లాట్ బుక్ చేసుకొనుటకు రూ.35/- లు చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు. స్లాట్ బుక్ అయిన వారు స్లాట్ రసీదు పొందాలని ఇది వరకే స్లాట్ బుక్ చేసికొని వెయిటింగ్ లిస్టు పొందిన వారికి మీ సేవ నందు ఎంట్రీ చేయించిన మొబైల్ నెంబరుకి స్లాట్ బుక్ అయ్యి సదరం క్యాంపు తేది, స్థలం వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా పంపబడుతుందని తెలిపారు. ఎస్ఎంఎస్ నందు సదరం క్యాంపు తేదీన మాత్రమే సంబందిత దివ్యాంగులు హాజరు కావలసినదిగా కోరారు. క్యాంపునకు వచ్చునప్పుడు స్లాట్ బుక్ చేసుకున్న రశీదు తో పాటు మీసేవలో ఇచ్చిన పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార కార్డు జీరాక్స్ కాపీ, ఇదివరకు మీరు ప్రభుత్వ లేదా ఇతర ఆసుపత్రిలో చూయించుకున్న సంబంధిత రిపోర్టులు ఒరిజినల్, జీరాక్స్ లు తప్పని సరిగా తీసుకురావాలని పేర్కొన్నారు. రిపోర్టులు తీసుకొని రాకపోతే డాక్టర్ చూడరని, సదరం సర్టిఫికేట్ రెన్యూవల్ వున్న వారు ఓల్డ్ సదరం సర్టిఫికెట్‌తో పాటుగా సంబంధిత మెడికల్ రిపోర్టులు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. సదరం సర్టిఫికేట్ గడువు ముగిసిన లబ్దిదారులు త్వరగా రెన్యూవల్ చేసుకోవాలని లేకుంటే చేయూత పింఛన్లు నిలిపివేస్తారని పేర్కొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా ఉప ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రమేష్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఉప ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోన సముందర్ ఆరోగ్య ఉప కేంద్రం ను డాక్టర్ రమేష్ సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు దోమల పెరుగుదలను అరికట్టవచ్చునని తెలిపారు. తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు వ్యాధులను పూర్తిగా అరికట్టవచ్చాన్నారు. ఇందుకు ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా ఆరోగ్య ఉప కేంద్రంలోగాని దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని చూయించుకోవాలన్నారు. అన్ని కేంద్రాలోల జ్వరానికి సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే గా నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటింటికి తిరిగి ఆరోగ్య విషయాలను, జ్వరానికి సంబంధించిన కేసులను నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ మలేరియా నివారణ అధికారి సాయి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న ఉప ఆరోగ్య వైద్యాధికారి

ఆరోగ్య కేంద్రం తనిఖీ

మండలంలోని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రమేష్ తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలను ఆయన వైద్యాధికారిణి డాక్టర్ సుప్రియను అడిగి తెలుసుకున్నారు. సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. రికార్డులను పరిశీలించి ఆస్పత్రిలో ఈ నెలలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని, ఆవరణలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ మలేరియా అధికారి సాయి, పాల్గొన్నారు.

షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రెండు లక్షలు రూపాయలు మాఫీ చేయాలని, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రతినిధి బృందం అడిషనల్ కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ప్రభాకర్.. కార్యదర్శి బి దేవారం మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి 30 శాతం మంది రైతులకు మాత్రమే రుణం మాఫీ చేశారని తెలిపారు. రెండు పంటలకు 15వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఈనాటికి అతిలేదు గతి లేదని ఎద్దేవా చేశారు.. పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వం చెల్లిస్తానని చెప్పి చేయలేదని అన్నారు.. ధరణి సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని, జక్రాన్ పల్లి మండల పరిధిలో అర్గుల్ గ్రామానికి చెందిన కుంట రాజేష్ తను కొనుగోలు చేసిన భూమికి.. వంశపారంపర్యంగా వచ్చిన భూమికి ధరణి వల్ల వచ్చిన ఇబ్బందులతో రిజిస్ట్రేషన్ ఆగిపోయాయన్నారు. . వ్యవసాయానికి రెండు బోర్లు వేసి నష్టపోయి.. తెచ్చిన అప్పులకు వడ్డీలతో మితిమీరిపోయి భూములు అమ్ముకోలేక ఇటు అప్పులు తీర్చుకోలేక ఈనెల 8న ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని.. ఒక ఉద్యోగం ఇవ్వాలని.. ధరణి సమస్యలన్నీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి .రామకృష్ణ. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సారా సురేష్. జిల్లా అధ్యక్షులు. కామ్రేడ్ గుమ్ముల గంగాధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి. జిల్లా సహాయ కార్యదర్శి బి బాబన్న, ఉపాధ్యక్షులు పుట్టి నాగన్న, సహాయ కార్యదర్శి రాజన్న, ఆకుల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

12 యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అధికారంలోకి రాకముందు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలోని 12 యయూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మంత్రులను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. హైదరాబాదులోని ఐటి మంత్రి శ్రీధర్ బాబును అన్ని సంఘాల నాయకులతో శుక్రవారం కలిసి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. డిమాండ్లను సీఎం, ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకుని వెళ్తానని, పూర్తి వివరాలు తీసుకొని సీఎంతో మాట్లాడతానని తెలియజేశారన్నారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వరంగల్లో జరిగిన సభలో యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ వారికి రెగ్యులర్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారని, అ హామీ కి కట్టుబడి రెగ్యులరైజ్ చేయాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ హాయ్ లింబాద్రిని కలిసి రెగ్యులరైజ్ డిమాండ్లను వివరించారు. రెగ్యులర్‌తో పాటు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరారు. రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతో పాటు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు కూడా సమానంగా వేతనాలు ఇస్తూ వారికి వచ్చే బెనిఫిట్స్ వర్తింపజేయాలని పేర్కొన్నారు. ఈ ఆర్డర్ కాపీలో రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఇచ్చే మూల వేతనంతో పాటు డి ఏ, హెచ్ ఆర్ ఎ సమానంగా అసిస్టెంట్ కాంట్రాక్టర్లకు ప్రొఫెసర్లకు ఇవ్వాలని లేఖ ద్వారా కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం12 యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల గౌరవ అధ్యక్షులు ధర్మతేజ విజయేందర్ రెడ్డి, ఉపేందర్, డాక్టర్ వి దత్త హరి, డాక్టర్ బి గంగ కిషన్ ,డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ దేవర శ్రీనివాస్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ గోపి రాజ్, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ రాజశేఖర్, సనత్ ఉపేందర్, విజేందర్ రెడ్డి, సురేష్ నాయక్, నవీన్ కుమార్, వీరేశం, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు

అల్ల కొండ ఊరు ఉద్భవం ఐదు ఆలయాలకు ప్రసిద్ధి పుస్తకం ఆవిష్కరణ



పుస్తకం ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

అల్ల కొండ చరిత్ర చాలా గొప్పదనీ ఆర్మూర్ ఆర్‌డిఓ బి.రాజా గౌడ్ అన్నారు. ఖిల్లాలో పూర్వ కట్టడాలు రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ అల్ల కొండ ఖిల్లా చరిత్రను విద్యార్థులకు తెలియజేసే విధంగా నిర్వహించడం గర్వ కారణమని ఆయన నిర్వాహకుల్ని అభినందించారు. అనంతరం అల్ల కొండ ఖిల్లా చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. వ్యాసరచనక్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు యోగ్యత పత్రాలు బహుమతులతో పాటు "అల్ల కొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి "పుస్తక రచయిత బుక్‌లకు పంపిణీ చేశారు. బాల్కొండ మండల కేంద్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు "అల్లకొండ ఖిల్లా పూర్వ చరిత్ర " అంశంపై వ్యాస రచన పోటీలు, క్విజ్ పోటీలు శాంభవి ఉన్నత పాఠశాల బాల్కొండలొ నిర్వహించారు. కార్యక్రమం అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి , నేషనల్ యూత్ ప్రాజెక్టు/యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్, దక్షిణ ఆసియా మైత్రి సదస్సు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సంయుక్తంగా వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ మదర్ థెరిస్సా, మైనారిటీ, శాంభవి ఉన్నత పాఠశాలలకు తహశీల్దార్ శ్రీధర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శాంభవి పాఠశాల చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బుసం సత్య నారాయణ సంయుక్త కార్యదర్శి సంతోష్,డి.పవన్ పాల్గొన్నారు.

అంధ విద్యార్థుల ఎయిడెడ్ పాఠశాలకోసం కృషిచేస్తా

- జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి
- అంధ విద్యార్థుల తల్లిదండ్రులు. ఉపాధ్యాయులతో సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ బైపాస్ రోడ్డు సమీపంలో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంధుల పాఠశాలలో అంధ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బీ, గౌరవ అతిథులుగా మాజీ కార్పొరేటర్ చంద్రకళ, మాయ వర్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ.. స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ మానసిక, దివ్యాంగుల సంక్షేమం అభ్యున్నతి కోసం చేస్తున్న కృషి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని తెలిపారు. దివ్యాంగులు పోటీ పడుతూ అన్ని రంగాల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో సైతం ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నా రన్నారు. దివ్యాంగా విద్యార్థుల అభ్యున్నతి కోసం వారికి కావాల్సిన వసతులపై రాష్ట్ర కమిటీకి నివేదిక పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధ విద్యార్థుల ఎయిడెడ్ పాఠశాల కోసం తమ వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు పంపేదుకు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం మాజీ కార్పొరేటర్లు చంద్రకళ, మాయావర్ సాయిరాం మాట్లాడుతూ.. స్నేహసొసైటీలో చదివిన ఎంతోమంది అంధ విద్యార్థులు, మానసిక, దివ్యాంగ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ స్నేహ సొసైటీ అంధుల కేంద్రంలోకి పంపినప్పటి నుండి వారిలో ఎంతో మార్పు వచ్చిందని చదువులో ముందడుగులో ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కార్యదర్శి సిద్దయ్య , రిటైర్డ్ ఈ ఐ ఎస్ ఐ జీవన్ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు రజిత, పరమేశ్వరి, ఉపాధ్యాయులు లక్ష్మి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోకి సాంకేతిక విద్య

నవతెలంగాణ-మాక్లూర్

ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలో గల హవర్డ్ కమ్యూనిటీ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో గల నైపుణ్యాలను బయటకి తీయడానికి సాంకేతిక విద్యను అందిస్తుందని పాఠశాల డైరెక్టర్ బాపురావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సాంకేతిక విద్యను అందించటానికి రొబోటిక్‌లొ పేరు పొందిన సంస్థ మెంటర్మితో కలసి గ్రామీణ విద్యార్థులకు సైతం రోబోటిక్స్ నైపుణ్యాలను అందించనుందన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను బయటకు తీయడానికి సాంకేతికతను పెంపొందించడానికి సైన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు విజయ్ కిరణ్, కరస్పాండెంట్, పత్రి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెంగారంలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మెంగారం గ్రామంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్టు వైద్యాధికారి హిమబిందు తెలిపారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. ఐదుగురికి జ్వరాలు గుర్తించామన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, హెల్త్ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

రుణమాఫీ సర్వే.. కుటుంబ సభ్యుల నిర్ధారణ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో రుణమాఫీలో భాగంగా శుక్రవారం కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసి వారి వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ పరిశీలించి రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.


సర్వే నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

లెండి త్వరగా పూర్తయ్యేలా చర్యలు

- జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు
- ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

లెండి ప్రాజెక్టును త్వరగా పూర్తియ్యేలా చర్యలు తీసుకుంటామని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. అంతర్రాష్ట్ర లెండి ప్రాజెక్టును జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులతో కలిసి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఎమ్మెల్యే ప్రాజెక్టు పనులు పరిశీలించి అధికారులను అడిగి ప్రాజెక్టు ప్లానింగ్ ఇతర వివరాలు పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 35 ఏళ్ల క్రితం ప్రారంభించిన లెండి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద, డోంగ్లి మండలాలలో దాదాపు 22 నుంచి 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రాజెక్టు నిర్మాణంపై చర్చలు జరుపుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. అంతరాష్ట్ర జల సమస్యల పరిష్కారం కొరకు ఉన్నత కమిటీని ఏర్పాటు చేసి త్వరగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపడుతామన్నారు. ప్రాజెక్టుకు కావాల్సిన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామన్నారు. 2025 నాటికి జుక్కల్ నియోజకవర్గానికి లెండి ప్రాజెక్టు నీళ్లు తీసుకొస్తామని హామీనిచ్చారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, మహారాష్ట్ర లెండి ప్రాజెక్టు ఉన్నత అధికారులు, జుక్కల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


లెండి ప్రాజెక్టును పరిశీలిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే

మీ కుటుంబ సేవలు మరువలేనివి..

మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీ కుటుంబ సేవలు మరువలేనివని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కొనియాడారు. మద్నూర్ మండల మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి దంపతుల కుమారుడైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రామ్ పటేల్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. జన్మదినం సందర్భంగా ఆ యువ నాయకునికి ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.

కట్టు కాలువకు నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు

- ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని నేలమత్తడి కట్టు కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడంతో మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావును గురువారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కట్టుకాలువ శిథిలావస్థకు చేరుకొని సాగునీరు సకాలంలో అందించలేకపోయింది. గతంలో ప్రజాప్రతినిధులకు పలుసార్లు సూచించినా పట్టించుకోలేదు. నామమాత్రంగా తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి చేతులెత్తేశారు. కట్టు కాలువ ద్వారా నీళు రాకపోవడంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కట్టుకాలువ నుంచి ఐలాపూర్ ఊర చెరువు, సువర్ణకుంట చీర పెండ్లకుంట, రాంపూర్‌తో పాటు లింగంపేట్ వందలు ఎకరాలకు సాగునీరు అందించేది. అదేవిధంగా లింగంపేట్ గ్రామం నుండి చీర పెండ్లకుంటకు వెళ్లే కట్టు కాలువ మట్టితో పూర్తిగా నిండిపోవడంతో చీర పెండ్లకుంటతో పాటు ఆయకట్టు రైతులకు సాగునీరు కట్టుకాలువ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయాయి. దీంతో లింగంపేట్ గ్రామంలో కట్టకాలువ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. లింగంపేట కాంగ్రెస్ మండల నాయకులు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి మహమ్మద్ ఫతియోద్దీన్, టిపిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీ ఉద్దీన్, సంగమేశ్వర్ తదితరులున్నారు.

రుణమాఫీపై వ్యవసాయ అధికారుల సర్వే

నవతెలంగాణ-భిక్కనూర్

రుణమాఫీపై మండల వ్యవసాయ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాధా మాట్లాడుతూ రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కానీ వారు మండలంలో 600 కుటుంబాలు ఉన్నాయని ఇందులో 100 కుటుంబాలు ఫ్యామిలీ గ్రూపింగ్ ఆన్‌లైన్ సర్వే పూర్తి చేసినట్టు వివరించారు. రుణమాఫీ కాని వారు, ఆధార్ కార్డు బ్యాంక్ ఖాతాలలో పేరు తప్పు ఉండడం, పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకపోవడం వంటి ఇతర కారణాల వలన రుణమాఫీ కాని వారి వివరాలు సేకరించి సమస్య పరిష్కరించనున్నట్టు తెలిపారు. రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందకుండా రైతు వేదికలలో వివరాలు అందజేసి వ్యవసాయ అధికారులకు సహకరించాలని కోరారు. ఫ్యామిలీ గ్రూపింగ్ సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యామిలీ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్టు వివరించారు. రైతులు అందుబాటులో ఉండి వ్యవసాయ అధికారులకు వివరాలు తెలియజేసి సహకరించాలని సూచించారు. రైతు వేదికలో ఆన్‌లైన్ నమోదు వివరాలను ఏడిఏ అపర్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు తదితరులున్నారు.

ఓటర్ల విభజనపై గ్రామ కార్యదర్శులకు బిఎల్‌ఓ లకు ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రెంజల్

రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వార్డుల వారీగా హెూటల్లో విభజనపై గ్రామ కార్యదర్శులకు, బిఎల్‌ఓ లకు, తగు సూచనలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలకు బిఎల్ఓ లకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో విభజన కార్యక్రమాలను పూర్తి చేయాలని, అలాగే సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్రతి గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించే స్ప్రేలు కొట్టాలని సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే గా పాటించాలన్నారు. ఓటర్ జాబితాలు సవరణలు ఏలాంటి సమస్యలు ఎదురైన, కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు, మండల పంచాయతీ అధికారి రఫీ హైమద్ సంప్రదించాలని ఆయన కార్యదర్శులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే రాదని ఆయన స్పష్టం చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రఫీ హైమద్, కార్యదర్శులు, బీ ఎల్ వో ల, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఆదర్శం.. ఎడపల్లి ఇంచార్జి ఎంఈవో

- నేడు ఉద్యోగ విరమణ..

నవతెలంగాణ-ఎడపల్లి



ఎందరో విద్యార్థులకు ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి రామారావు ఆదర్శంగా నిలిచారు. ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. నేడు ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనపై ప్రత్యేక కథనం.

మండలంలోని మంగళ్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, ఎడపల్లి ఇంచార్జి ఎంఈవోగా రామారావు బాధ్యతలు నిర్వర్తిసున్నారు. ఆయన ఉపాధ్యాయ వృత్తి చేపట్టినప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే జిల్లాలోని సుమారు ఆరు మండలాలకు ఇన్చార్జిగా వ్యవహరించారు. మంగళ్‌పాడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన సమయంలో సమయపాలన పాటిస్తూ ఉపాధ్యా యులను ఏకతాటిపై నడిపించారు. ఆరో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న పిల్లల పట్ల రామారావుతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేకతలను నిర్వహించారు. 2023-2024 విద్యాసంవత్సరాల కాలంలో 100శాతం ఉత్తీర్ణత బాల బాలికలు సాధించేందుకు రామారావు ఎంతో కృషి చేశారు. అంతేకాకుండా సేవచేసే మంచి మనసూ ఉంది. పదవ తరగతి వార్షిక పరీక్షల సమయంలో నిరుపేద విద్యార్థులు ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఉంటే రామారావు తన సొంతంగా పిల్లల భవిష్యత్తు కొరకు పరీక్ష ఫీజులను కట్టారు. విధి నిర్వహణలో ఆయన అంకితభావంతో పనిచేస్తూ సహ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు. ఎడపల్లి మండలంలో ఉన్న సుమారు 40 పాఠశాలలను సందర్శించి సమస్యలున్నచోట పరిష్కార మార్గానికి చొరవ చూపారు.

నేడు ఉద్యోగ విరమణ..

ఎడపల్లి మండలంలోని మంగళ్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్చార్జి విద్యాశాఖ అధికారి రామారావు నేడు ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన మండలానికి అందించిన సేవలు చాలా గొప్పవని విద్యాశాఖ అధికారులతో పాటు, మండల శాఖ సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు.

చిట్టడవిలా ప్రకృతివనం..

- ఆదర్శంగా నిలుస్తున్న ఈసనపల్లి వనం..
- 32 రకాల చెట్ల పెంపకం

నవతెలంగాణ-రామారెడ్డి

అడవిని తలపిస్తూ, పల్లెకు ప్రకృతి అందాలను అందిస్తోంది ప్రకృతి వనం. అంతేకాకుండా మండలానికే ఆదర్శంగా నిలిచింది. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని ఈసన్నపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వనం చిట్టడవిలా ఏపుగా పెరిగిన చెట్లతో చూపరులను కనువిందు చేస్తోంది. మండల కేంద్రానికి ఒక కిలోమీటర్ దూరంలో, ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి కూత పెట్టు దూరంలో ఉన్న పల్లె ప్రకృతి వనం 32 రకాల, 3,900 చెట్లతో ఆహ్లాదకరంగా ఏర్పడిన పచ్చని హారం. ఎస్ఆర్ఈజీఎస్, గ్రామపంచాయతీ నుండి రూ.3లక్షలు పైనిధులతో ఏర్పాటుచేసిన ప్రకృతి వనంలో పనస, రామ సీతాఫలం, తైవాన్ జామ, కొబ్బరి, బాదం, నిమ్మ, సపోటా, వేప కానుగ, మామిడి, గులాబీ, మందార వంటి అనేక రకాల రంగురంగుల చెట్లతో ప్రకృతి వనం రమణీయంగా ఉంది. మాజీ సర్పంచ్ కందూరి బాలమణి లింబాద్రి, పంచాయతీ కార్యదర్శి గంగావతి సరేష్, పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామస్తుల సహాయ సహకారాలతో పల్లె ప్రకృతి వనాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారు.


చెట్లు ఏపుగా పెరగడంతో చిట్టడవిని తలపిస్తున్న పల్లెప్రకృతి వనం


పల్లెప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన మొక్కలు


పల్లెప్రకృతి వనం ముఖద్వారాం

ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి

- ఏసీపీ పి.శ్రీనివాస్
- సాటాపూర్ రైతు వేదికలో శాంతి కమిటీ సమావేశం


మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-రెంజల్

హిందూ ముస్లింలు ప్రశాంత వాతావరణంలో కలసి మెలసి పండగలను జరుపుకోవాలని బోధన్ ఎసిపి పి.శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని సాటాపూర్ రైతువేదికలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు వినాయకుల నిమజ్జన పండుగకు ప్రతి ఒక్కరూ సహకరించి శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. వినాయక చవితిని పండుగను పురస్కరించుకొని ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల్లోని గుంతల రోడ్లపై మొరం పనులు చేపట్టి ఎలాంటి అపశృతి కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునే వారు ముందుగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు తప్పకుండా 24 గంటలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మండపాలలో డిజిటల్ కెమెరాలను పెట్టాలని ఆయన నిర్వాహకులకు ఆదేశించారు. నిమజ్జన శోభాయాత్రలో డీజే వాడకూడదని, భక్తి, భజనలతో శోభాయాత్ర జరుపుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్, విద్యుత్ ఏఈ రాజలింగం, రెంజల్ ఎస్ఐ ఈ.సాయన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు శాంతి కమిటీ సమావేశం

- గాంధారి ఎస్సై ఆంజనేయులు

నవతెలంగాణ-గాంధారి

గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్క సభ్యుడు వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహించే శాంతి కమిటీ సమావేశానికి హాజరుకావాలని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో గల హారాలే ఫంక్షన్ హాల్‌లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

నిర్భయంగా రాసే పత్రిక..

నవతెలంగాణకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు

నవతెలంగాణ దినపత్రిక కథనాలను, వార్తలను నిర్భయంగా.. నిక్కచ్చిగా రాస్తోందని పలువురు అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా వారు నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు.

- నవతెలంగాణ-విలేకరుల బృందం

ప్రజా సమస్యలపై స్పందించేది

- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



ప్రజా సమస్యలపై నిర్భయంగా స్పందించి రాసేది నవ తెలంగాణ పత్రిక. సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, సమాజంలో అరాచకాలు, అసమానతలపై నవతెలంగాణ నిర్భయంగా వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటి ఎప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రికలు ఉండాలి. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

సమస్యలను వెలికితీయడంలో ముందంజ

- టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.రమణ

నవతెలంగాణ-కామారెడ్డి



ప్రజా సమస్యల్ని వెలికితీసి అనునిత్యం వాటిని ప్రపంచానికి తెలిసేటట్టు చేస్తూ, సంబంధిత ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చేరేటట్టు చేయడంలో 'నవతెలంగాణ 'దినపత్రిక ముందువరుసలో ఉంటుంది. ఎలాంటి ప్రజాస్వామిక ఆందోళనలనైనా వెలుగులోకి తెస్తూ.. సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తుంది నవతెలంగాణ దినపత్రిక.

ప్రజల పక్షాన నిలిచేది నవతెలంగాణ

- వ్యాపారవేత్త బెజగం చంద్రశేఖర్

నవతెలంగాణ-పిట్లం



ప్రజల పక్షాన నిలిచే పత్రిక నవ తెలంగాణ ఒక్కటే. ఈ దినపత్రిక ప్రజా సమస్యలను నిరంతరం వెలికి తీసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. సమాజంలో నేడు పత్రికలు వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ సందర్భంగా సిబ్బందికి, విలేకరులకు పేరుపేరునా శుభాకాంక్షలు.

అనుదినం ప్రజాసమస్యలను గుర్తిస్తుంది

- ఎంపీడీవో కమలాకర్

నవతెలంగాణ-పిట్లం



నవతెలంగాణ దినపత్రిక అనుదినం ప్రజా సమస్యలను గుర్తిస్తుంది. అంతేకాకుండా చాలా పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అర్థమయ్యే విధంగా వార్తలు విశ్లేషిస్తుంది. ప్రభుత్వ పథకాలను ప్రజలకు నిత్యం ప్రచురిస్తూ అందరి మన్ననలు పొందుతుంది. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవ వేడుకలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో నవ తెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు.

నిరంతరం ప్రజల పక్షమే

- ఎంపీడీవో ప్రభాకర్ చారి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



నవతెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజల పక్షమే ఉంటుంది. కార్మికులు, బలహీన వర్గాల సమస్యలను వెతికితీస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో నవతెలంగాణ కృషి ఎనలేనిది. నిష్పక్షపాతంగా వార్తలు రాయడంలో నవతెలంగాణ కృషి బాగుంది. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పత్రిక కార్యాలయ సిబ్బందికి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు.